بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్
తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

సంపాదకులు:
సయ్యద్ రసూల్
నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్
అక్బర్

సంపుటి 4
సంచిక 07
వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

14 ఫిబ్రవరి 2019, 08 జమాది ఉస్సాని 1440, హి.ఖ, 14 తబ్లీఘ్ 1398, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

لَا یَتَّخِذِ الۡمُؤۡمِنُوۡنَ الۡکٰفِرِیۡنَ اَوۡلِیَآءَ مِنۡ دُوۡنِ الۡمُؤۡمِنِیۡنَ ۚ وَمَنۡ یَّفۡعَلۡ ذٰلِکَ فَلَیۡسَ مِنَ اللّٰہِ فِیۡ شَیۡءٍ اِلَّاۤ اَنۡ تَتَّقُوۡا مِنۡہُمۡ تُقٰىۃً ؕ وَیُحَذِّرُکُمُ اللّٰہُ نَفۡسَہٗ ؕ وَاِلَی اللّٰہِ الۡمَصِیۡرُ ○

విశ్వాసులు విశ్వాసులను వీడి అవిశ్వాసులను మిత్రులుగా చేసుకో కూడదు. ఒకవేళ ఎవరైనా అలా చేసినచో అట్టి వారికి అల్లాహ్‌తో ఎలాంటి సంబంధము ఉండదు. మీలో వారితో జాగ్రత ఉన్నవారికి మాత్రమే అల్లాహ్ తాలా తనను గూర్చి తానే వ్యక్తపర్చు కొనును. నిశ్చయముగా మరల అల్లాహ్‌వైపే తిరిగి వెళ్ళెదము.

ధనవంతులలో కొంచం అహం కనిపించును. కాని నేటి కాలపు పండితులలో చాలా అధికముగా కనిపిస్తుంది. వారి అహం ఒక గోడ వలే వారి మార్గంలో అడ్డుగా నిలిచినది. నేను ఆ గోడను కూల్చి వేయాలను కుంటున్నాను. ఈ గోడను కూల్చివేసినచో వారు వినయంతో వ్యవహరించెదరు.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

## వ్యతిరేకుల కోసం దుఆ చేయవలెను:

ఇట్లనిరి: వ్యతిరేకులపై కొన్ని సందర్భాలలో మేము కఠినముగా వ్యవహరించాము. అది కేవలం వారి గర్వంను దూరం చేయడం కోసము మాత్రమే. అవి వారి దుర్భాషలకు సమాధానములు కావు. కేవలం చికిత్స కొరకు చేదు మందు మాత్రమే. అల్ హఖ్ఖ్ ముర్రున్. కాని ప్రతి ఒక్కరి విషయంలో ఇలా వ్రాతపూర్వకముగా వ్యవహరించకూడదు. జమాఅత్ సభ్యులు ఆచితూచి వ్యవహరించవలెను. కేవలం మొండి వైఖరితోని లేదా శత్రుత్వం వలన ఇలాంటి పదాలు వ్రాస్తున్నామా? లేకా ఏదేని సత్స సంకల్పంతో వ్రాస్తున్నామా? అని ప్రతి ఒక్క వ్యక్తి ఆత్మపరిశీలన చేసుకోవాలి.

మరల ఇట్లనిరి: వ్యతిరేకుల పట్ల శత్రుత్వంను ప్రదర్శించకూడదు. వారి కోసం ఎక్కువగా దుఆ చేయవలెను. ఆపై ఇతర విధానాలతో ప్రయత్నించవలెను.

మరల ఇట్లనిరి: ప్రజలు మీకు దు:ఖము కల్గించెదరు, రకరకాలుగా బాధించెదరు. అయినా కూడ మన జమాఅత్ సభ్యులు ఆవేశంనకు గురికాకూడదు. ఆవేశంనకు గురై మనసు బాధించే పదాలు పలుకకూడదు. ఇలాంటి వారిని అల్లాహ్ తాలా ఇష్టపడడు. అల్లాహ్ తాలా మన జమాఅత్‌ను ఒక ఆదర్శముగా నిలుపదలిచాడు.

మరల ఇట్లనిరి:ఇది దైవ కార్యము, దైవ కార్యము ఎన్నడు ఆగదు. ఈ విషయంలో మా అడుగులు ఆవగింజంత కూడ అటుఇటుగా లేవు.

మరల ఇట్లనిరి: ప్రజల దూషణల వలన మేము ఆవేశంనకు గురికాము.

మరల ఇట్లనిరి: ధనవంతులలో కొంచం అహం కనిపించును. కాని నేటి కాలపు పండితులలో చాలా అధికముగా కనిపిస్తుంది. వారి అహం ఒక గోడ వలే వారి మార్గంలో అడ్డుగా నిలిచినది. నేను ఆ గోడను కూల్చి వేయాలను కుంటున్నాను. ఈ గోడను కూల్చివేసినచో వారు వినయంతో వ్యవహరించెదరు.

మరల ఇట్లనిరి: అల్లాహ్ తాలా నిష్టాపరులను ప్రేమించును. దేవుని వైభవమును దృష్టియందుంచుకొని అందరితో చక్కగా వ్యవహరించుము. అందరు దేవుని ప్రాణులేనని గుర్తించుము. ఎవరిపై దౌర్జన్యము చేయకుము, ఎవరిపై కోపంను చూపకుము, ఎవరిని తక్కువచేసి చూడకుము. జమాఅత్‌లో ఒక్క చెడ్డవాడున్నను అతడు అందరిని చెడ్డవారిగా మార్చును. ఒకేవళ ఆవేశం కట్టలు తెంచుకొని వస్తున్నచో ఆ ఆవేశం ఎక్కడి నుండి వస్తున్నదో ఆత్మపరిశీలన చేసుకొనుము. ఇది చాలా భయంకరమైన పరిస్థితి.

### నిష్టాపరతను గూర్చి ఉపదేశము:

మన జమాఅత్ శ్రేయస్సు కొరకు నిష్టాపరతను గూర్చి ఉపదేశించడమే ముఖ్య అంశమని భావించడం జరిగింది. ఎందుకనగా నిష్టాపరత లేకుండా అల్లాహ్ తాలా ఏ విధముగా ప్రీతిచెందడు అనే విషయం ప్రతి వివేకవంతుని తెలుసు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. **ఇన్నల్లాహ్ మఅల్లజీన త్తఖౌ వల్లజీన హుం మోహ్సినూన్.** (అన్నహల్ :129)

మన జమాఅత్(సభ్యుల)కు నిష్టాపరత చాలా ముఖ్యం. వారు నేనొక అవతారపురుషుణ్ణి అని వాగ్దానం చేసిన పురుషునితో అనుబంధమును కల్గియున్నాము మరియు అతని బైఅత్ పరంపరలో చేరియున్నామనే ఒక ప్రత్యేక ఆలోచన వారిలో కలగాలి. ఫలితముగా వారు ఏదేని అసూయ, ఈర్ష, లేదా అన్యారాధనలలో మునిగియున్నచో లేదా మరేదేని ప్రాపంచిక వ్యామోహంలో పడి యున్నచో వాటి ఆపదల నుండి రక్షించబడుదురు.

ఎవరైనా అస్వస్థకు గురైనచో అది చిన్న జబ్బు అయినను లేదా పెద్ద జబ్బు అయినను ఆ జబ్బుకు వైద్యం చేయించనంత వరకు చికిత్స బాధను అనుభవించనంత వరకు అతడు స్వస్థత పొందలేడు. ఒక చిన్న నల్లని మచ్చ ముఖముపై వచ్చినచో అది పెద్దది అవుతూ ఎక్కడ ముఖమునంత నల్లగా మార్చుతుందో అనే ఆందోళన కల్గుతుంది. అదే విధముగా పాపము అనే ఒక నల్ల మచ్చ హృదయంపై కూడ వస్తుంది. చిన్న చిన్న నిప్పు మిరుగులకు గాలి తాకినచో పెద్ద మంటగా మారుతుంది. అదే విధముగా చిన్న పాటి ఆ మచ్చయే చివరికి పెద్దదై ముఖము నంతయు నల్లగా మార్చును.

అల్లాహ్ తాలా కృపాశీలుడు, కరుణాప్రపూర్ణుడు. అదే విధముగా ఉగ్రుడు, ప్రతీకారుడు కూడ. ఒక జమాఅత్ చాలా పెద్ద పెద్ద వాగ్దానాలు, ప్రకటణలు చేయుచున్నది, కాని ఆచరణలో మాత్రం అందుకు అనుగుణముగా లేదని అతడు చూసినచో అతని కోపం, ఆవేశం రెట్టింపగును. అప్పుడు అలాంటి జమాఅత్‌ను శిక్షించుటకు అవిశ్వాసులనే ప్రేరేపించును. ముసల్మానులు ఎన్నో సార్లు అవిశ్వాసుల చేత హింసించబడ్డారనే సత్యాన్ని చరిత్ర తెలిసిన వారు గుర్తించెదరు. చెంగేజ్‌ఖాన్, హాలాఖు ఖాన్ వంటివారు ఎన్నో సార్లు ముసల్మానులను నాశనం చేశారు. వాస్తవానికి ముసల్మానులకు సహాయ సహకారములు అందించెదనని అల్లాహ్ తాలా వాగ్దానాలు కూడ చేశాడు. అయినకూడ ముసల్మానులు ఓటమిపాలైనారు. ఇలాంటి ఘటణలు అప్పుడప్పుడు చోటు చేసుకుంటాయి. అందుకు కారణం ఏమిటంటే అతని జమాఅత్ లా ఇలాహ్ ఇల్లలాహ్ అని ప్రకటిస్తూ, వారి హృదయం మరోవైపు ఉన్నచో, వారి కార్యకలపాలు ప్రాపంచిక పరమైనవై యున్నచో అట్టి జమాఅత్‌ను చూసి అల్లాహ్ తాలా తన ఆగ్రహంను ప్రదర్శించును.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 5-7)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:** ఒకరకముగా చెప్పదలచినచో నేటి కాలపు క్రైస్తవులు, వారి తత్వవేత్తలు ఇంజీల్‌లో పేర్కొనట్లుగా దేవుని సామ్రాజ్యానికి పునాదులైన ఆకాశమనేది ఏది లేదు అనే ఒక అభిప్రాయాన్ని కల్గియున్నారు. కాని ప్రస్తుతం భూగోళపు ఒక భాగం మన కాళ్ల క్రింద గలదు. కొన్ని వేల విధి ధర్మపు సంకేతాలు దానిపై బహిర్గత మవుచున్నాయి. ఈ మార్పులు చేర్పులు, దుర్ఘటణలు, వినాశాలు అన్ని ఏదో ఒక ప్రత్యేక యజమాని ఆదేశముతోనే జరుగుతున్నాయని అర్థం చేసుకోలేరా?. అయినా కూడ ఈ భూమండలంపై దేవుని చక్రవర్తిత్వం లేదని ఎలా చెప్పగలరు?. నేటి కాలంలో ఒకవైపు క్రైస్తవులు ఆకాశాన్ని తిరస్కరిస్తున్న సమయంలో ఇలాంటి బోధనలు బోధించడం సవ్యం కాదు. ఎందుకనగా దేవుని చక్రవర్తిత్వం భువిపై లేదనే దుఆను ఇంజీల్‌లో స్వీకరించిబడింది. పైగా మరొవైపు క్రైస్తవ పరిశోధకులు అనగా నూతన పరిశోధనల ద్వారా ఆకాశమనేది ఏదియు లేదని, అలాంటి ఉనికి కనిపించడం లేదని తేల్చిన విషయాన్ని స్వీకరించారు. కావున దీని ద్వార తెలియునదేమనగా దేవుని సామ్రాజ్యం ఆకాశంలో లేదు, భువిపై లేదు. ఆకాశాన్ని క్రైస్తవులు తిరస్కరించారు. భూమండలపు సామ్రాజ్యం గూర్చి ఇంజీల్ చేతులెత్తేసింది. వారు తెల్పిన దాని ప్రకారమే ఇప్పుడే దేవుని వద్ద ఆకాశపు సామాజ్ర్యం గాని, భూమండలపు సామ్రాజ్యం గాని లేవు. కాని మన ఆరాధ్యదైవుడు మాత్రం ఫాతిహా ఆధ్యాయములో ఆకాశపు పేరును గాని, భూమండలపు పేరును గాని ఎక్కడా ప్రస్తావించలేదు. పైగా అతడు సకల లోకాల సంరక్షకుడిని అనే వాస్తవాన్ని మనకు అందించాడు. అనగా ప్రాణులున్నంత వరకు, జనులు ఉన్నంత వరకు. భౌతికాయాన్ని, ఆత్మలన్నింటిని సృష్టించువాడు, సంరక్షించువాడు అల్లాహ్‌యే. అనుక్షణం వాటిని పోషిస్తుంటాడు. వాటికి అనుగుణముగా పరిస్థితులను ఏర్పరుస్తాడు. లోకాలన్నింటిపై అతని సంరక్షణ, కరుణా, దయా, ప్రతిఫల మరియు శిక్ష తత్వాలు ఒకే విధముగా కొనసాగుతాయి. మరల గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఫాతిహా ఆధ్యాయములో మాలిక్ యౌమిద్దీన్ అని తెల్పిన పదం యొక్క అర్థం కేవలం ప్రళయ దినము రోజున తిర్మాణం చేయుటయే కాదు. ప్రళయ దినమనేది వాస్తవానికి ప్రపంచం అంతరించిన సమయంలో వెలుగులోకి వచ్చేదే అయినప్పటికి దాని ఒక రకం ఈ భూమండలం నుండే ప్రారంభమగుననే విషయాన్ని పవిత్ర ఖుర్‌ఆన్ పదే పదే స్పష్టముగా తెల్పుతుంది. ఈ విషయం వైపే **యజ్‌అల్ లకుం ఫుర్ఖానన్** (అల్ అన్‌ఫాల్: 30) అను సూక్తి సూచిస్తుంది.

అజ్ఞాన, దుష్ట స్వభావం గల ప్రతి ఒక్కరు ఆధారాలతో నిరూపించలేక పోయినప్పుడు ఖడ్గము లేదా తుపాకిని చేత బట్టుటకు ప్రయత్నించెదరు. ఇతర మార్గాలతో కాకుండా కేవలం ఖడ్గముతో వ్యాపించు నట్టి ధర్మము దైవం నుండి కాదని నేను మీకు పదే పదే తెల్పుచున్నాను. ఒకవేళ ఇలాంటి జిహాద్ విడకుండా, కేవలం ఆగ్రహానికి గురై సత్యప్రియులకు దజ్జాల్, ముల్‌హిద్ అని నామకరణం చేస్తున్నచో మేము మా ఉపన్యాసంను **ఖుల్ యా అయ్యుఅల్ కాఫిరూన్, లా అబుదు మా తఅబుదూన్** అనే రెండు పదాలతో ముగిస్తాము. అంతర్గత కలహాలు, విభేదాలు గల ఈ కాలంలో మీ నామ మాత్రపు మసీహ్ మరిము మహ్దీ ఎవరెవరిని ఖడ్గముతో సంహరించును. సున్నీల దృష్టిలో షియాలు ఖడ్గముతో సంహరించుటకు అర్హులు కారా?, షియాల దృష్టిలో సున్నీలు ఖడ్గముతో సంహరించుటకు, వినాశం చేయుటకు అర్హులు కారా?. ఇలా మీలో గల మీ వర్గీయులే మీ సిద్ధాంతాల ప్రకారం శిక్షించుటకు అర్హులైనచో మీరు ఎవరెవరితో జిహాద్ చేయుదురు?. కాని దేవునికి ఖడ్గపు అవసరం లేదనే విషయాన్ని నిశ్చయముగా గుర్తుంచుకొండి. అతడు తన ధర్మమును ఆకాశ సంకేతాల ద్వారా భూమండలంపై వ్యాపింపజేయును. అతనినెవరు అడ్డుకోలేరు. గుర్తుంచుకోవలసిన మరొక విషయమేమనగా ఇకపై ఈసా ఎన్నడు అవతరించడు. ఎందుకనగా అతడు **ఫలమ్మ తవఫైతని** అని ప్రళయదినమున స్వీకరించు ఈ సూక్తిలోనే తాను మరల ప్రపంచములో అవతరించనని ఎంతో స్పష్టముగా అంగీకరించినట్లు తెలుస్తుంది. అందుకే ప్రళయదినమున క్రైస్తవులు ఎలా మార్గభ్రష్టులైనారో నాకు తెలియదని సమాధానమిచ్చును. ఒకవేళ వారు మరల ప్రపంచములో అవతరించినచో క్రైస్తవులు ఎలా మార్గభ్రష్టులైనారో నాకు తెలియదని ఎందుకు సమాధానమిత్తురు?. కావున తాను మరల ప్రపంచమునకు వెళ్ళలేదని వారు ఎంతో స్పష్టముగా ఈ సూక్తి ద్వారా సమాధానమిత్తురు. ఒకవేళ వారు మరల ప్రపంచములో అవతరించి నలుబది సంవత్సరాల వరకు జీవించి, ఆ తరువాత క్రైస్తవుల స్థితిగతుల గురించి నాకేం తెలియదని దేవుని ముందు వారు అబద్ధం ఎందుకు చెప్పుదురు?. వాస్తవానికి వారు దేవునితో నేను మరల ప్రపంచమునకు వెళ్ళినప్పుడు అక్కడ 40 కోట్ల మంది క్రైస్తవులను కలిసాను, వారి గురించి పూర్తిగా తెలుసుకున్నాను, వారు మార్గభ్రష్టులైన విషయంను గ్రహించాను, అందుకే వారందరిని ముసల్మానులుగా మార్చివేసి, శిలువలను విరగొట్టి, నేను నీ బహుమతికి అర్హుడినైనాని చెప్పాలి కాని, నాకేం తెలియదని ఎందుకు అబద్ధమాడెదరు?. మొత్తానికి తాను మరల ఈ ప్రపంచములో అవతరించనని స్వయముగా ఈసా(అ)నే ఎంతో స్పష్టముగా ఈ సూక్తి ద్వారా తెలియజేసాడు. మసీహ్ మరణించాడని, శ్రీనగర్‌లోని ఖానియార్ వీధిలో వారి సమాధి గలదనేదే సత్యం. + ఇకపై స్వయముగా దేవుడే అవతరించును, నిజాయితితో పోరాడువారితో అతడే స్వయముగా పోరాడును. దేవుడు పోరాడడం ఆశ్చర్యకరమైన విషయమేమి కాదు. ఎందుకనగా అతడు సంకేతాల రూపంలో పోరాడును. కాని మానవుడు పోరాటం నిశ్చయముగా అభ్యంతర కరమైనదే. ఎందుకనగా అతడు దౌర్జన్యంగా పోరాడును.

కేరియర్ డిలాసేరా అను ఒక ఇటలీ ప్రముఖ వార్త పత్రిక ఒక విచిత్రమైన కథనాన్ని ప్రచురించింది.

“13 జులై 1879న యురోషలంలో తన జీవితంలో ఒక దైవజనుడిగా పేరుగాంచిన మస్మి కోర్మోరా అను ఒక వృద్ధ సన్యాసికి కొన్ని అస్థిపాస్థులున్నట్లు వెలుగులోకి వచ్చింది. అక్కడి గవర్నర్ వారి బంధువులను ఆరా తీసి వారికి అతని రెండు లక్షల ప్రాంక్‌లను (ఒక లక్ష, 28వేల, 750 రూపాయలను)అప్పగించెను. అవి ఆ సన్యాసి చాలా కాలం నుండి సాధన చేసిన ఒక గుహ నుండి లభ్యమైనవి. రూపాయలతో పాటు కొన్ని దస్తావేజులు కూడ వారి బంధువులకు అప్పగించడం జరిగింది. కాని వాటిని వారు చదువలేకపోయారు. కొంత మంది ఇబ్రాని పండితులకు ఆ దస్తవేజులను చూచు భాగ్యం లభించింది. వారు ఆ పురాతనమైన ఇబ్రాని భాషలో గల దస్తావేజులను చూడగానే ఆశ్చర్యానికి లోనయ్యారు. వాటిని చదవగా అందులో ఈ విధముగా గలదు.

“మరియమ్మ కుమారుడైన ఏసు సేవకుడు, పిత్రస్ మాహిగీర్ ప్రజలలో దేవుని పేరున, అతని ఇష్టానికి అనుగుణంగా ప్రసంగిస్తున్నాడు” మరియు ఆ లేఖ ఈ విధముగా ముగిసింది.

“పిత్రస్ మాహి గీర్ అనబడే నేను యేసు పేరున, మరియు నా 90 సంవత్సరాల జీవితంలో అమితాభిమానంతో ఈ పదాలను మన నాయకుడు, మిత్రుడైన మరియమ్మ కుమారుడు యేసు మరణించిన 300ల సంవత్సరాల తరువాత దేవుని పవిత్రమైన గృహమునకు సమీపంలో ఉన్నటువంటి బూలేరు గృహములో వ్రాయవలెనని తీర్మాణించడమైనది. ”

ఆ పండితులు ఈ లేఖ పిత్రస్ కాలం నుండి కొనసాగుతు వస్తుందని నిర్ధారించారు. లండన్ బైబిల్ సొసైటి వారు కూడ ఇదే అభిప్రాయంను వ్యక్తపర్చారు. వారి బంధువులను క్షుణ్ణముగా పరీక్షించిన పిదప బైబిల్ సొసైటి వారు నాలుగు లక్షల లేరాలకు (రెండు లక్షల ముప్పైఐదు వేల ఐదువందల రూపాయలకు) ఆ లేఖను దాని యజమానుల నుండి కొనుగోలు చేయాలని నిశ్చయించుకున్నారు.

మరియమ్మ కుమారుడైన ఏసు దుఆ, వారివురికి శాంతి చేకూరుగాకా!, అతడిట్లనెను: “ ఓ దేవుడా! నేను దేనినైతే చెడు అని భావించెదనో దానిపై ఆధిక్యత సాధించు సామర్థ్యం నాకు లేదు. నాలో కల్గిన సత్కార్యపు ఆలోచనను కూడ నేను ఆచరించలేక పోతున్నాను. కాని ఇతర ప్రజలు వారనుకున్నది సాధించుకుంటున్నారు. నేను సాధించుకోలేకపోతున్నాను. నా కర్తవ్యంతోనే నా కీర్తి ప్రతిష్టలు ముడిపడి యున్నవి. నాకన్న క్రింది స్థాయిలో మరెవరు లేరు. కనుక అత్యున్నత శిఖరాన్ని అధీష్టించిన ఓ దేవా! నా పాపాలను క్షమించు, నా శత్రువులకు నాపై నిందారోపణ చేయు అవకాశంను కల్పించకుము, నా మిత్రుల దృష్టిలో నన్ను అల్పుడిని చేయకు, నా నిష్టాపరత నన్ను కష్టాలకు గురి చేయకుండునట్లు చూడుము, ఈ ప్రపంచమే నాకు అమితానంధమును నిచ్చునదిగా, లేదా ముఖ్య సాధనమైనట్లుగా చేయకుము, నాపై కనికరం చూపని వ్యక్తిని నా అధికారున్ని చేయకుము, అపార దయామయుడవైన ఓ దేవా! నీ కరుణతో నన్ను కరుణించుము, నీ దయానుగ్రపు ఆవశ్యత గలవాడే ఇతరులపై దయ చూపును.(75-77).

# జుమా ప్రసంగము

హజ్రత్ ఖల్లాద్ బిన్ అమర్ బిన్ జమూహ్ అన్సారి బద్రి అనుచరులలో ఒకరు. వారు తమ తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్, సోదరులు హజ్రత్ ముఆజ్, హజ్రత్ అబూ ఐమన్, హజ్రత్ ముఅవ్వజ్‌లతో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ అబూ ఐమన్ వీరి సోదరులు కారని కూడ చెప్పుకోవడం జరుగుతుంది. వారు కేవలం వీరి తండ్రిగారైన అమర్ బిన్ జమూహ్ స్వతంత్రమును కల్పించినటు వంటి ఒక బానిస అని చెప్పుకోవడం జరుగుతుంది.

హజ్రత్ ఖల్లాద్ తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్ గురించి ఇట్లు ప్రస్తావన గలదు. బదర్ సందర్భమున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం జిహాద్ కొరకు పిలుపునిచ్చిరి. అమర్ కాలికి నొప్పి వున్నందున వారి కుమారులు బదర్ యుద్ధములో పాల్గొనకూడదని వారిని నిలువరించిరి. అల్లాహ్ తాలా కూడ వైకల్యం గలవారికి యుద్ధం నుండి మినహాయింపు నిచ్చెను. అందుకోసమే వారి నలుగురు కుమారులు అమ్రూ బిన్ జమూహ్‌తో మేము నలుగురు కుమారులం యుద్ధానికి వెళ్ళుచున్నాము, నీవు ఎందుకు వచ్చి ఇబ్బంది పడతావు, అల్లాహ్ తాలా కూడ మీలాంటి వారికి మినహాయింపు నిచ్చాడు కదాఅని నిలువరించిరి. అందువలన వారిలో కోరిక ఉన్నప్పటికి కుమారులు నిలువరించినందున వారు బదర్ యుద్ధంలో పాల్గొనలేకపోయారు.

ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరులు హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్. వారి తల్లి పేరు ఫఖీహ్ బిన్తె సకన్ కాగా తండ్రి పేరు ఆమిర్ బిన్ నాబి. వీరి తల్లి గారు కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి, హుజూర్ (స) బైఅత్ చేయు భాగ్యమును పొందినారు. మొట్ట మొదట మక్కాలో విశ్వసించిన ఆరుగురు అన్సార్‌లలో హజ్రత్ ఉఖ్బా బిన్ ఆమిర్ ఒకరు. వారు బైఅతె అఖ్బా ఊలాలో కూడ పాల్గొనిరి.

ఇప్పుడు నేను అమెరికాకు చెందిన చాలా ప్రాచీన అహ్మది అయిన ఒక మహిళ గురించి ప్రస్తావింతును. వారి జనాజ నమాజ్ కూడ జుమఅ నమాజ్ తరువాత చదివింతును. వారి పేరు సిస్టర్ ఆలియా షహీద్ గారు. వీరు కీ॥ శే॥ అహ్మద్ షహీద్ గారి సతీమణి. 26 డిసెంబర్ తేదీన వీరు మృతి చెందిరి. అల్లాహ్ తఆలా వీరికి చాలా సుదీర్ఘ ఆయువు ప్రసాదించి సేవ చేయుటకు అనుగ్రహించెను. ఆరోగ్యము కూడ ప్రసాదించెను. వారి వయసు 105 సం॥లు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! اناللہ وانا الیہ راجعون۔

లజ్నా ఇమా అల్లాహ్ అమెరికాలో వారి సేవలు మరవరానివి. ఎంతో అద్భుత ఆధ్యాత్మిక తత్వం గలవారు. వంద సంవత్సరాల వయస్సు ఉన్నప్పటికి సమావేశాలలో పాల్గొనేవారు. మనందరికి వారు ఒక ఉదాహరణ.

అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారిలో నున్న ధార్మిక సేవ స్ఫూర్తి, ఉత్సాహమును వారి సంతానములో కూడ కల్పించుగాక!

సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 11 జనవరి 2019 ( 11 సులహ్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ۔

صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ۔

హజ్రత్ ఖల్లాద్ బిన్ అమర్ బిన్ జమూహ్ అన్సారి బద్రి అనుచరులలో ఒకరు. వారు తమ తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్, సోదరులు హజ్రత్ ముఆజ్, హజ్రత్ అబూ ఐమన్, హజ్రత్ ముఅవ్వజ్‌లతో కలిసి బదర్ యుద్ధములో పాల్గొనిరి. హజ్రత్ అబూ ఐమన్ వీరి సోదరులు కారని కూడ చెప్పుకోవడం జరుగుతుంది. వారు కేవలం వీరి తండ్రిగారైన అమర్ బిన్ జమూహ్ స్వతంత్రమును కల్పించినటు వంటి ఒక బానిస అని చెప్పుకోవడం జరుగుతుంది.

(ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 184, ఖల్లాద్ బిన్ అమ్రూ(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003)

బదర్ యుద్ధము కొరకు బయలు దేరిన తరువాత నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం తమ సైన్యముతో కలిసి మదీనాకు కొంత దూరాన సుఖ్యా అనే ప్రాంతములో విడిది చేసిరి. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఖతాదహ్ తన తండ్రితో ఈ విధముగా ఉల్లేఖించిరి. మదీనా కన్న ముందు ఉన్నటు వంటి సుఖ్యా ప్రాంతములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక బావి వద్ద విడిది చేసి అక్కడ నమాజ్ సల్పిరి. ఆ తరువాత మదీనా వారి కొరకు దుఆ చేసిరి. హజ్రత్ అద్ది బిన్ అబి జగ్బా మరియు బస్‌బస్ బిన్ అమ్రూ ఆ ప్రాంతములో ఆ విడిది సమయంలో నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిదిలో హాజిరై ఇలా విన్నవించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసల్లం మీరు ఇక్కడ విడిది చేయడం, అనుచరులను సరిచూసుకోవడం చాలా బాగా అనిపించింది. మేము దీనిని శుభపరిణామంగా భావిస్తున్నాము. ఎందుకనగా మా బనూసల్మా మరియు ఉసైకా మధ్యలో పోరాటం జరిగినప్పుడు మేము కూడ ఇక్కడ విడిది చేశాము. ఇస్లాం కన్న పూర్వపు విషయాన్ని వారు ప్రస్తావిస్తున్నారు. మదీనాకు సమీపంలో జుబాబ్ అనే ఒక పర్వతం గలదు. ఆ పర్వతానికి సమీపంలోనే ఉసైకా అనే ప్రాంతం గలదు. ఆ ప్రాంతంలో అధిక సంఖ్యలో యూదులు గలరు. అప్రాంతములోనే మనము కూడ మన అనుచరుల సంఖ్యను సరిచూసుకున్నాము. యుద్ధానికి సామార్థం గలవారికి అనుమతించడం జరిగింది. ఆయుధాలు ఎత్తుటకు సామార్థ్యం లేనివారిని తిరిగి పంపించడం జరిగింది. ఆ తరువాత మేము ఉసైకాలో ఉన్న యూదులవైపు ముందుకు వెళ్ళాము. ఆ సమయంలో ఉసైకాలో ఉన్న యూదులు అన్ని ప్రాంతాలలో ఉన్న యూదులపై ఆధిక్యతను కల్గి యుండిరి. మేమువారితో యుద్ధం చేసి వారిని హతమార్చితిమి. వారిలో పరస్పరం యుద్ధం జరిగింది. అందుకే వారిట్లనిరి. ఓ రసూల్లాహ్ ! సల్లల్లాహు అలైహి వసల్లం మనము ఖురైష్‌లతో యుద్ధం చేసినప్పుడు కూడ అల్లాహ్ తాలా మీ కన్నులకు చల్లదనంను చేకూర్చునని నాకు నమ్మకం గలదు. అనగా ఏవిధముగానైతే గతంలో మాకు విజయం సిద్దించినదో అదే విధముగా నేడు మీకు కూడ విజయం సిద్దించును.

హజ్రత్ ఖాల్లాద్ మరల ఇట్లు తెల్పిరి. ఉదయం వరకు ఖుర్‌బాలో ఉన్నటువంటి నా కుటుంబ సభ్యుల వరకు నేను చేరుకున్నాను. బనూ సల్మా నివసించునట్టి ప్రాంతం పేరు ఖుర్‌బా. మరల ఇట్లనిరి. నాతో తండ్రి ఉమ్రూ బిన్ జమూహా ఇట్లు తెల్పిరి. బహుశా మీరు వెళ్ళి ఉంటారని నేను భావించాను. మొదటి కథనములో తన తండ్రి అమ్రూ బిన్ జమూహాతో కలి యుద్ధానికి వెళ్ళిరి. కాని ఈ కథనముతో మరియు ఇతర కొన్ని కథనాలతో అమ్రూ బిన్ జమూహా యుద్ధానికి వెళ్ళలేదని తెలుస్తుంది. సుఖ్యా ప్రాంతములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కసారి పరిశీలించి ఆ తరువాత లెక్కించినారని నేను వారికి తెలియపర్చాను. అప్పుడు హజ్రత్ అమ్రూ ఇది చాలా మంచి శుభసూచికమని తెల్పిరి. దేవుని ప్రమాణం! మీరు అవిశ్వాసులైన ఖురైష్‌లపై విజయంను పొందుదురని, ఆ తరువాత యుద్ధ సంపదను చేజిక్కించుకుందురని నేను ఆశిస్తున్నాను. ఏరోజైతే మేము ఉసైకా వైపు ప్రయాణించామో ఆ రోజు మేము ఇక్కడే విడిది చేశాము. మొదటి కథనములో వచ్చినటువంటి ఈ పూర్వపు ప్రస్తావనను అనగా యూదులు పరస్పరం యుద్ధాలు చేశారను విషయంను ఈ కథనము కూడ బలపర్చినది.

హజ్రత్ ఖల్లాద్ ఇట్లనిరి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హుసైకా అనే ప్రాంతము పేరును మార్చి సుఖ్యా అని పెట్టిరి. ఈ స్థలమును కొనుగోలు చేయాలని నా మనసులో కోరిక కలిగెను. కాని నా కంటే ముందే హజ్రత్ సాద్ బిన్ అబీ వఖ్ఖాస్ దానిని రెండు ఒంటెలకు బదులు కొనుగోలు చేసిరి. మరి కొందరి దృష్టిలో వారు అవౌకియాలకు అనగా రెండు వందల ఎనబై దిర్హమ్‌లకు కొనుగోలు చేసినారని గలదు. ఆ ప్రాంతాన్ని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ విషయమును విన్నప్పుడు ఈ కొనుగోలు ఎంతో లాభదాయకమని కొనియాడిరి. (కితాబుల్ మఘాజి, సంపుటి 1, పుట 37-38, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2013).

హజ్రత్ ఖల్లాద్ తండ్రి హజ్రత్ అమ్రూ బిన్ జమూహా బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. కాని హజ్రత్ ఖల్లాద్, వారి తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్, హజ్రత్ అబూ ఐమన్ వీరు ముగ్గురు ఉహద్ యుద్ధములో పాల్గొని, ముగ్గురు వీరమరణం పొందినారు. (ముస్తద్రికుల్ అలా సహిఅయిన్, సంపుటి 3, పుట 226, కితాబుల్ముఆరుఫతు స్సహాబ, బాబ్ జికర్ మనాకిబ్, అమ్రూబిన్ జమూహా, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002). అనగా స్వయముగా, తన సోదరుడు, తన తండ్రి ఈ ముగ్గురు ఉహద్ యుద్ధంలో పాల్గొన్నారు. వారి తండ్రి బదర్ యుద్ధంలో పాల్గొనలేదు. వారి తండ్రికి యుద్ధంలో పాల్గొనాలనే ఆకాంక్ష ఉండేది. కాని వారి కాలు ఒకటి కుంటిగా ఉండేది. ఆ వైకల్య కారణం చేత వారి కుమారులు వారిని బదర్ యుద్ధంలో పాల్గొనకూడదని నిలవరించిరి.

హజ్రత్ ఖల్లాద్ తండ్రి హజ్రత్ అమర్ బిన్ జమూహ్ గురించి ఇట్లు ప్రస్తావన గలదు. బదర్ సందర్భమున హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం జిహాద్ కొరకు పిలుపునిచ్చిరి. అమర్ కాలికి నొప్పి వున్నందున వారి కుమారులు బదర్ యుద్ధములో పాల్గొనకూడదని వారిని నిలువరించిరి. అల్లాహ్ తాలా కూడ వైకల్యం గలవారికి యుద్ధం నుండి మినహాయింపు నిచ్చెను. అందుకోసమే వారి నలుగురు కుమారులు అమ్రూ బిన్ జమూహాతో మేము నలుగురు కుమారులం యుద్ధానికి వెళు్ళచున్నాము, నీవు ఎందుకు వచ్చి ఇబ్బంది పడతావు, అల్లాహ్ తాలా కూడ మీలాంటి వారికి మినహాయింపు నిచ్చాడు కదాఅని నిలువరించిరి. అందువలన వారిలో కోరిక ఉన్నప్పటికి కుమారులు నిలువరించినందున వారు బదర్ యుద్ధంలో పాల్గొనలేకపోయారు. కాని ఉహద్ సందర్భమున అమర్ తన కుమారులతో నన్ను మీరు బదర్ యుద్ధములో కూడ పాల్గొననివ్వలేదు. ఉహద్ సందర్భమున మీరు నన్ను ఆపలేరు. నేను తప్పక వెళుతాను, ఉహద్‌లో పాల్గొంటానని తెల్పిరి. అందుకు వారి కుమారులు మరల వైకల్యంను చూపుతూ వారిని నిలువరించుటకు ప్రయత్నించగా వారు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి అనుమతి కోసం వేడుకొంటానని సమాధానమిచ్చిరి. కావున వారు హుజూర్ (స) సన్నిదిలో చేరుకొని ఇట్లు వేడుకొనిరి. ఈ సారి కూడ నా కుమారులు నన్ను జిహాద్‌లో పాల్గొనకూడదని నిలువరిస్తున్నారు. గతంలో బదర్ నుండి కూడ నిలువరించారు. ఇప్పుడు ఉహద్‌కు వెళ్ళకూడదని అడ్డుకుంటున్నారు. నేను మీతో కలిసి ఈ జిహాద్‌లో పాల్గొనాలని ఆశించుచున్నాను. అల్లాహ్ ప్రమాణము! అల్లాహ్ తఆలా నా హృదయపూర్వక కోరికను నెరవేర్చి, నాకు అమరత్వము ప్రసాదించును. ఈ కుంటి కాలుతోనే నేను స్వర్గములో ప్రవేశించెదనని ఆకాంక్షను వ్యక్తపర్చెను.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. “ఓ అమర్! నిస్సందేహంగా నీ అచేతనను అల్లాహ్ తఆలా స్వీకరించును. కాని జిహాద్ నీకు తప్పనిసరి కాదు.” ఆ తరువాత వారి కుమారులకు కూడ ఇలా హితబోధ చేసిరి. మీరు వీరిని సత్కార్యము నుండి ఆపకండి, వారి హృదయపూర్వక కోరిక ఇలా వున్నప్పుడు పాల్గొననివ్వండి. అల్లాహ్ తఆలా వారికి అమరత్వము ప్రసాదించును కావచ్చు. ఆ తర్వాత హజ్రత్ అమర్ తమ ఆయుధలు ధరించి ఇట్లు ప్రార్థన చేయుచు ఉహద్ వైపు ప్రయాణమైరి. اللهم ارزقنی شهادة ولا تردّنی الی اهلی خائبا అనగా ఓ అల్లావ్హా! నాకు అమరత్వము ప్రసాదించుము. అసఫలముగా నన్ను నా ఇంటికి తిరిగి పంపకుము. అల్లాహ్ తఆలా వారి ప్రార్థనను స్వీకరించి వారికి అక్కడ అమరత్వము ప్రసాదించెను. (ఉసదుల్ ఘాబా సంపుటి4, పుట 195-196, ఖల్లాద్ బిన్ అమ్రూ(రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

హజ్రత్ ఖల్లాద్ తల్లి హజ్రత్ హింద్ బిన్తె అమ్రూ హజ్రత్ జాబిర్ బిన్ (హజ్రత్ హింద్ యొక్క తండ్రి మరియు భర్త ఇరువురి పేరు అమ్రూయే) అబ్దుల్లాహ్‌కు అత్తమ్మ అగుదురు. ఉహద్ యుద్ధములో హజ్రత్ హింద్ తన భర్త, తన కుమారుడు, తన సోదరులు అమరులైన తర్వాత వారి పార్థివ దేహాలను ఒంటెపై పెట్టుకొనిరి. కాని వారి గురించి ఆదేశము అందిన తర్వాత వారిని తిరిగి ఉహద్‌నకు చేర్చిరి. వారు అక్కడే ఉహద్‌లో సమాధి చేయబడిరి. (అసాబ, సంపుటి 2, పుట 287, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).

వీరు ముగ్గురు వీరమరణం పొందినారని తెలిసినప్పుడు వారిని మదీనా తీసుకవచ్చిరి. కాని ఉహద్ అమరులను గూర్చి ఆదేశం అందిన తరువాత మరల వారు వారిని ఉహద్‌నకు చేర్చిరి. ఈ విషయమును గూర్చి పూర్తి వివరణ ముందు ప్రస్తావించబడును. ఉహద్ అమరులు ఉహద్‌లోనే సమాధి గావించబడాలనేది అల్లాహ్ తాలా ఆకాంక్ష. ఈ ఘటణ ఈ విధముగా గలదు. హజ్రత్ ఆయిషా(రజి) ఉహద్ యుద్ధ స్థితిగతులను తెలుసుకొనుటకు మదీనా స్త్రీలతో కలిసి గృహము నుండి బయటకు వచ్చిరి. అప్పటి వరకు ముసుగు ధరించాలనే ఆదేశము అవతరించలేదు. వారు (హజ్రత్ ఆయిషా(రజి)) హర్రహ్ అను ప్రాంతమునకు చేరగా వారికి అబ్దుల్లాహ్ బిన్ అమ్రూ చెల్లెలు హింద్ బిన్తె అమ్రూ తారసపడిరి. వారు తమ ఒంటెను తీసుకొని మదీనాకు వస్తుండిరి. ఆ ఒంటెపై వారి భర్త, హజ్రత్ అమర్ బిన్ జమూహ్, కుమారుడు హజ్రత్ ఖల్లాద్ బిన్ అమర్, సోదరుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ పార్థివ దేహములుండెను. యుద్ధ రంగమును గూర్చి తెలుసుకోవాలనే కుతూహలంతో హజ్రత్ ఆయిషా(రజి) అక్కడ వున్నటువంటి ప్రజల పరిస్థితి గురించి నీవు ఏమైనా చెప్పగలవా? అని వారిని అడిగిరి. అందుకు హిందా “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగానే వున్నారు. వారు సల్లల్లాహు అలైహి వసల్లం క్షేమంగా వున్నందున ప్రతి ఆపద సులభమగును, వారు క్షేమంగా వున్నందున బాధ పడాల్సిన విషయమేమి లేదని” సమాధానమిచ్చిరి.ఆ తరువాత హజ్రత్ హిందా ఈ సూక్తిని చదివి వినిపించెను. వరద్దల్లాహుల్లజీనా కఫరూ బిఘైజిహిం లం యనాలు ఖైరన్ వకఫ అల్లాహుల్ మోమినీనల్ ఖితాల క కానల్లాహు ఖవియ్యన్ అజీజ (అహ్‌జాబ్ : 26). అనగా, అల్లాహ్ తాలా అవిశ్వాసులను వారి కోపాగ్నితో ఎలాంటి ప్రయోజనంను పొందకుండానే తిరిగిపంపెను. విశ్వాసులవైపు నుండి పోరాడుటకు అల్లాహ్ చాలును. అల్లాహ్ సర్వశక్తిమంతుడు, సంపూర్ణ ఆధిపత్యం గలవాడు.

ఒంటె పై ఎవరెవరున్నారు? అని హ॥జత్ ఆయిషా(రజి) అడిగిరి. అప్పుడు హిందా నా సోదరుడు, నా కుమారుడు ఖల్లాద్, నా భర్త అమర్ బిన్ జమూహ్ వున్నారని సమాధానమిచ్చిరి. నీవు వారిని ఎక్కడికి తీసుకుళు ్ళచున్నావని హ॥జత్ ఆయిషా(రజి) మరల అడుగగా, వారిని మదీనాలో సమాధి చేయుటకు నేను తీసుకెళ్ళుచున్నానని సమాధానమిచ్చిరి. అనంతరం వారు తమ ఒంటెను కదిలించగా అది అక్కడే కూర్చొనెను. అప్పుడు హ॥జత్ ఆయిషా (రజి) దీనిపై బరువు అధికముగా ఉన్నదని సూచన ఇవ్వగా, ఇది రెండు ఒంటెలకు సమానమైన బరువును మోస్తుంది, కాని ఇప్పుడు ఇది పూర్తి భిన్నముగా నడుస్తుందని సమాధానమిచ్చిరి. ఆ తరువాత ఒంటెను దూషించగా అది లేచి నిలబడింది. అప్పుడు దాని ముఖమును ఉహద్ వైపు చేసి నడపగా అది వెంటనే వేగంగా నడువసాగెను. కనుక హ॥జత్ హింద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఈ సంఘటన గురించి తెలుపగా హుజూర్(స) సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఈ ఒంటెను అల్లాహ్ తఆలా అలా నడిపించెను. అనగా ఇది మదీనాకు వెళ్ళకూడదు, ఉహద్ వైపు రావలెనని ఆదేశించడం జరిగింది. తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ భర్త యుద్ధానికి వెళ్ళుటకు ముందు ఏమైన వీలునామ తెల్పినారా? అని ప్రశ్నించగా, హ॥జత్ హిందా ఇట్లు సమాధానమిచ్చెను. నా భర్త యుద్ధానికి వెళ్ళుటకు ముందు ఖిబ్లా వైపు ముఖం త్రిపి ఈ విధముగా దుఆ చేసిరి. ఓ అల్లాహ్! నన్ను నా కుటుంబం వైపు అవమానంతో తిరిగి పంపకుము. నాకు వీరమరణంను అందించుము. అప్పుడు హుజూర్ (స) అందుకే ఒంటే మదీనా వైపు నడవలేక పోయింది. ఆ తరువాత ఇట్లనిరి. ఓ అన్సార్ వర్గీయులారా? మీలో చాలా మంది పుణ్యాత్ములు గలరు, ఒకవేళ వారు దేవుని ప్రమాణం అని ఏదేని కోరికను కోరుకున్నచో అల్లాహ్ తాలా తప్పకుండా ఆ కోరికను నెరవేర్చును. అమ్రూ బిన్ జమూహా కూడ వారిలో ఒకరు. ఆ తరువాత హుజూర్(స) హ॥జత్ అమ్రూ బిన్ జమూహాను ఉద్దేశించి ఇట్లనిరి. ఓ హింద్! నీ సోదరుడు అమరుడైన సమయం నుండి దేవదూతలు అతనిని కాపాడుచున్నారు, అతనిని ఎక్కడ సమాధి చేయాలని ఆలోచనలో పడ్డారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యుద్ధంలో అమరులైన వారందరి సమాధి కార్యక్రమాలు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉండిరి. మరల ఇట్లనిరి. ఓ హింద్! అమర్ బిన్ జమూహ్, నీ కుమారుడు ఖల్లాద్, నీ సోదరుడు అబ్దుల్లాహ్ స్వర్గములో పరస్పరం మిత్రులు. బదులుగా హింద్ ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! నన్ను అల్లాహ్ తఆలా వారి వద్దకు పంపాలని నా కొరకు కూడ ప్రార్థన చేయగలరని వేడుకొనిరి.

(కితాబుల్ మఘాజి, సంపుటి 1, పుట 232-233, ఘజ్వయే ఉహద్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2013).

ప్రస్తావించబడుచున్న రెండవ అనుచరులు హ॥జత్ ఉఖ్బా బిన్ ఆమిర్. వారి తల్లి పేరు ఫఖీహ్ బిన్తె సకన్ కాగా తండ్రి పేరు ఆమిర్ బిన్ నాబి. వీరి తల్లి గారు కూడ ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి, హుజూర్ (స) బైఅత్ చేయు భాగ్యమును పొందినారు. మొట్ట మొదట మక్కాలో విశ్వసించిన ఆరుగురు అన్సార్‌లలో హ॥జత్ ఉఖ్బా బిన్ ఆమిర్ ఒకరు. వారు బైఅతె అఖ్బా ఊలాలో కూడ పాల్గొనిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 28, ఉక్బా బిన్ ఆమిర్(రజి).ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

ఈ ఘటనకు చెందిన పూర్తి వివరములను అనగా ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాలో ఏ విధముగా ఇస్లాంను వ్యాపింపజేశారను విషయమును హ॥జత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ(రజి) సీరత్ కాతమున్నబియ్యీన్‌లో ఈ విధముగా పేర్కొన్నారు. “ ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ దినచర్య ప్రకారం మక్కాలోని అష్హురు హురుమ్ అనే తెగల వారికి ఇస్లాం సందేశమును అందించుటకు అవకాశం కోసం ఎదురుచూస్తుండగా యస్రబ్‌కు చెందిన ప్రముఖ వ్యక్తి సువైద్ బిన్ సామత్ మక్కాకు వచ్చారనే విషయం తెలిసింది. సువైద్ మదీనాలో ప్రాచుర్యం గల వ్యక్తి, తన ధైర్యసహసాలు, ప్రజ్ఞాశీలత మరియు ఇతర ప్రత్యేకతల వలన పరిపూర్ణుడని పిలువబడుచుండిరి. పైగా వారు కవులు. ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆచూకి తెలుసుకుంటూ వారి గుడారంనకు వెళ్ళి వారికి ఇస్లాం సందేశమును అందించిరి. అందుకు అతడు నా వద్ద కూడ మజల్లా లుఖ్మాన్‌అను ఒక ప్రత్యేకమైన భాషణం గలదని సమాధానమిచ్చిరి. అప్పుడు ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం నీ వద్ద ఉన్న భాషణంలో నండి కొంత భాషణంను నాకు వినిపించమని కోరిరి. అందుకు సువైద్ అందులోని కొంత భాగాన్ని వినిపించెను. ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ భాషణమును ఆలకించి దాని గొప్పతనంను గూర్చి కొనియాడిరి. అనగా నీవు మంచినే వినిపించావని తెల్పి, నా వద్ద కూడ ఒక గొప్ప భాషణం గలదు, అది విశిష్టతలో, వైభవంలో గొప్పస్థాయిని కల్గి ఉన్నది అని వివరించి పవిత్ర ఖుర్ఆన్ నుండి ఒక భాగంను వినిపించిరి. హుజూర్ (స) ఖుర్ఆన్‌ను వినిపించిన తరువాత నిశ్చయముగా ఇదొక గొప్ప భాషణమని అతడు కొనియాడెను. ఆ తరువాత అతడు ఇస్లాంను స్వీకరించకున్నను, అతడు ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యతను స్వీకరించెను, కాని వారి(స)ను తిరస్కరించలేదు. విచారకరమైన విషయమేమనగా, అతడు మదీనాకు వెళ్ళిన కొన్ని రోజులకే ఒక గొడవలో హతమార్చబడెను. ఇది బుఆస్ యుద్ధం కన్న ముందు జరిగిన ఘటన.

ఆ తరువాత ఆ కాలానికి సమీపంలోనే అనగా బుఆస్ యుద్ధానికి ముందు నిర్వహించబడిన బడిన హజ్‌యాత్రలో ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివిధ తెగల మధ్య పర్యటించుచుండిరి. అనుకోకుండా హుజూర్(స) దృష్టి కొందరు అపరిచితులపై పడింది. వీరు ఔస్ తెగకు చెందినవారు, తమ విగ్రహారాధకులైన శత్రువులకు భిన్నముగా ఖురైష్‌లకు సహాయసహకారములను అందించమని కోరుటకు వచ్చిరి. ఇది కూడ బుఆస్ యుద్ధమునకు పూర్వపు ఘటన. ఒక విధముగా చెప్పదలచినచో ఇది బుఆస్ యుద్ధం కొరకు సన్నహాలని చెప్పుకోవచ్చును. ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి వద్దకు చేరుకొని వారికి ఇస్లాం సందేశమును అందించిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశమును విన్న తరువాత వారిలో నుండి ఇయాస్ అనే ఒక నవయువకుడు లేచి నిలబడి, దేవుని ప్రమాణం! ఏ సందేశం కొరకు ఈ వ్యక్తి అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మనలను ఆహ్వానించుచున్నారో ఆ సందేశం నిశ్చయముగా మనము ఆశించి ఇక్కడికి వచ్చిన దానికన్న ఎంతో గొప్పదని నిర్మొహమాటంగా తెలిపెను. అనగా యుద్ధం కొరకు మనం సహాయం ఆశించుటకు బదులు అల్లాహ్‌వైపు మ్రొగ్గుచూపడం ఉత్తమం. కాని ఆ బృంద నాయకుడు ఒక పిడికెడు మట్టిని అతనిపైకి విసిరి మౌనంగా కూర్చొనుము, మనము ఈ పని కోసం ఇక్కడికి రాలేదని బదులిచ్చెను. ఫలితముగా ఆ వ్యవహారం అంతటితోనే ఆగిపోయింది. కాని ఇయాస్ తన గ్రామానికి తిరిగి వెళ్ళిన తరువాత అతడు తుదిశ్వాసను విడుచున్నట్టి సమయంలో ఏకేశ్వరోపాసనం అతని నాలుకపై ఉచ్చరించబడిందని పొందు పర్చబడింది.

ఆ తరువాత కొంత కాలానికి బుఆస్ యుద్ధం జరిగింది. 11వ నబ్వీ రజబ్ మాసంలో మక్కాలోనే యస్రబ్ వారిని ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం కలుసుకోవడం జరిగింది. ఈ ఘటన ప్రవక్తృత్వం ప్రకటించిన 11వ సంవత్సరము నాటిది. హుజూర్ (స) వారి పుట్టు పుర్వోత్త రాలను తెలుసుకోగా వారు ఖజ్‌రజ్ తెగకు చెందినవారని, యస్రబ్ నుండి వచ్చారని తెలిసింది. ఆం హ॥జత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో అభిమానంతో మీరు కొన్ని విషయాలను వినదలుచుకున్నారా? అని తెలుసుకొనగా, వారు ఆం మీరు ఏమి చెప్పదలుచుకున్నారో చెప్పండి మేము వింటామని సమాధానమిచ్చిరి. హుజూర్ (స) కూర్చొని వారికి ఇస్లాం సందేశమును అందించిరి. పవిత్ర ఖుర్ఆన్ కొన్ని సూక్తులను వినిపించి వారికి తమ అవతరణ ఉద్దేశమును గూర్చి తెలియపర్చిరి. వారు పరస్పరం ఒకరి ముఖాలు మరొకరు చూసుకొని ఇదే అద్భుత అవకాశం. ఆలస్యమైనచో యూదులు మనకంటే ముందంజలో ఉండవచ్చును అని భావించి ఆ ఆరుగురు వెంటనే ఇస్లాంను స్వీకరించిరి. ఆ ఆరుగురి పేర్లు

ఇట్లు గలవు. 1) బనూ నజ్జార్‌కు సంబంధించిన అబూ ఇమామ అసద్ బిన్ జరార, విశ్వసించువారిలో వీరు మొదటి వ్యక్తి. 2) ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తాత అబ్దుల్ ముత్తలిబ్ తల్లి గారి కుటుంబమునకు చెందిన ఔఫ్ బిన్ హారిస్. 3) బనూ జరీఖ్‌కు చెందిన రాఫి బిన్ మాలిక్. ఇప్పటి వరకు అవతరించిన పవిత్ర ఖుర్ఆన్‌ను ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి బహుకరించిరి. 4) బనీ సల్మాకు చెందిన ఖుత్బా బిన్ ఆమిర్. 5) బనీ హరామ్‌నకు చెందిన ఉఖ్బా బిన్ ఆమిర్. ( ఈ కథనము మొత్తం వీరిని గూర్చియే ప్రస్తావించబడుతుంది). 6) బనీ అబీద్‌నకు చెందిన జాబిర్ బిన్ అబ్దుల్లాహ్.

అనంతరం వీరు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతి తీసుకొని వెళ్ళుచుండగా మమ్ములను అంతర్యుద్ధము చాలా బలహీనపర్చినది, మాలో పరస్పరం చాలా విభేదాలు యున్నవి. మేము యస్రబ్‌నకు వెళ్ళిన తర్వాత మా సోదరులకు మేము ఇస్లాం సందేశము అందిస్తాము. మీ ద్వారా అల్లాహ్ తఆలా మమ్ములను మరల ఏకము చేయవచ్చును. అటులైనచో మేము అన్ని రకాలుగా మీకు సహకరించెదము అని చెప్పిరి. వీరు తిరిగి పోయిన తర్వాత వీరి వలన యస్రబ్‌లో ఇస్లాం గురించి చర్చ మొదలయ్యేను.

యస్రబ్ వారి తరపున బాహ్యా కారణములపరంగా మక్కాలో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సంవత్సరము ఆశాజనకంగా గడిపిరి. వారి వలన ఎలాంటి ఫలితములు వెలువడును, యస్రబ్‌లో సఫలము లభించునా లేదా అని తరచుగా వారు ఆలోచించేవారు. ముసల్మానుల కొరకు కూడ ఈ సంవత్సరం ఆశాజనకంగా ఉండెను. కొన్ని సార్లు నమ్మకంను వెల్లబుచ్చేవారు, మరికొన్ని సందర్భాలలో నిరాశను వ్యక్తపర్చేవారు. మక్కా నాయకులు, తాయిఫ్ అధికారులు ఎంతో కఠినముగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశమును తిరస్కరించడంను వారు చూశారు. ఇతర తెగలవారుకూడ ఒక్కరు తమ తిరస్కరణను బహిర్గితం చేయుచుండిరి. మదీనాపైనే ఎక్కడో ఒక చోట ఒక చిన్న నమ్మకం ఏర్పడుచుండెను, కాని కష్టాల, సమస్యల తూఫాన్‌లో ఆ చిన్న ఆశా ఎంతవరకు నిలుస్తుందో కూడ ఎవరు చెప్పలేని పరిస్థితి.

మరోవైపు రోజు రోజుకు మక్కా ప్రజల దౌర్జన్యములు అధికమగుచుండెను. ఇస్లాంను అంతమొందించుటకు ఇదే సువర్ణ అవకాశమని వారు బాగా అర్థము చేసుకొనిరి. కాని ఈ అతి క్లిష్టమైన సమయములో కూడ (ఇంతటి క్లిష్టమైన సమయం ఇస్లాం చరిత్రలోనే ఎప్పుడు రాలేదు) ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి వినమ్రులైన అనుచరులు ఒక గట్టి పర్వతము వలె తమ విశ్వాసంలో స్థిరముగా ఉండిరి. వారి ఈ సంకల్పము, స్థిరత్వము కొన్ని సార్లు వారి వ్యతిరేకులను కూడ ఆశ్చర్యానికి గురి చేసెను. ఈ వ్యక్తి ఎంతటి గట్టి మనోధైర్యాన్ని కల్గియున్నాడు. ఏదియును వారిని వారి స్థలము నుండి కదలించడం లేదు. వాస్తవానికి ఆ కాలములో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాక్కులలో ఒక ప్రభావవంతమైన గాంభీర్యము, వైభవము యుండెడిది. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎప్పుడు మాట్లాడినా ఎంతో వైభవము, గాంభీర్యము తొణికిసలాడేది. ఆపదల ఈ తుఫానులో వారి తల మరింత పైకి లేచేది. ఈ దృశ్యము ఒక వైపు ఖురైష్‌లను ఆశ్చర్యానికి గురి చేస్తూనే మరో వైపు వారిని భయభ్రాంతికి కూడ గురి చేసేది. ఆ రోజులను విశ్లేషించుచు సర్ విలియమ్ మియూర్ కూడ ఇట్లు వ్రాసెను.

“ఆ రోజులలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తన జాతికి ఎదురుగా ఎలా ధైర్యముతో నిలబడిరనగా కొన్ని సార్లు కదులుటకు కూడ అవకాశము యుండెడిది కాదు. తమ విజయము పట్ల సంపూర్ణ నమ్మకముండెను. కాని బాహ్యా రూపంలో అచేతన, నిస్సహాయ స్థితిలో వారు తమ చిన్న సమూహాముతో అనగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం రియు వారి కొద్ది మంది అనుచరులు, ముసల్మానులు ఆ కాలములో ఒక పులి నోట్లో చిక్కుకున్నట్లు కనిపించుచుండిరి. అయినను తనను ప్రవక్తగా పంపిన దేవుని సహాయ వాగ్దానముల పట్ల వారికి ధృఢమైన నమ్మకముతో ఏదియును తనను కదలించలేదు అన్నట్లుగా తన విశ్వాసంపై పటిష్టముగా నిలబడి యుండిరి. ఈ దృశ్యం కేవలం ఇస్రాయీలీలలో కాకుండా మరెక్కడ కనిపించని దృశ్యంను చూపెడుతుంది. ఇస్రాయీలీలు ఇలాంటి కష్టాలను ఇబ్బందులను చూసి దేవుని ఆస్థానంలో మ్రొకరిల్లుచూ ఇలా దుఆ చేసిరి. ఓ మా ప్రభువా! ఇప్పుడు నేను ఆం నేను ఒక్కడినే ఒంటరిగా మిగిలిపోయాను. మరల ఇట్లు వ్రాసిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రదర్శించిన ఈ దృశ్యం ఒక విధముగా ఇస్రాయీలీల ప్రవక్తల కన్న గొప్పది. ...........ఈ సందర్భములోనే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ పదాలను ఉచ్చరించి ఇలా హెచ్చరించిరి. ఓనా జాతి ప్రజలారా! మీరు ఏమి చేయాలనుకున్నారో చేసుకోండి..... నేను కూడ ఒక గట్టి నమ్మకంతోనే ఉన్నాను.

మొత్తానికి ఇది ఇస్లాం కొరకు చాలా క్లిష్టమైన సమయం. మక్కా వారి తరపున పూర్తిగా నిరాశ ఎదురయ్యేను. కాని మదీనా వారు బైఅత్ చేసి వెళ్ళినందున అక్కడొక ఆశా కిరణం కనిపించుచుండెను. మదీనా కూడ మక్కా, తాయిఫ్ వలె తమను రద్దు చేయునా లేక దాని అదృష్టము మంచిగా యున్నదా అని బైఅత్ చేసి తిరిగి పోయిన వారి వైపు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో నమ్మకంతో ఎదురు చూడసాగిరి. ఈ క్రమంలోనే హజ్ సమయము వచ్చింది. హుజూర్(స) ఎంతో ఉత్సాహముతో తమ గృహము నుండి బయటికి వచ్చి మినా వైపు అఖ్బ ప్రాంతములో అటు ఇటు చూడగా, యస్రబ్ నుండి అక్కడికి వస్తున్న ఒక చిన్న బృందము కనిపించింది. ఆ సభ్యులు హుజూర్(స)ను చూచి సత్వరమే గుర్తు పట్టి, ఎంతో ఆప్యాయత, అభిమానముతో ముందుకు వచ్చి వారిని కలిసిరి. ఈ సారి 12 మంది వచ్చిరి. ఐదుగురు గత సం॥ ధృవీకరించిన సభ్యులు కాగా ఏడుగురు క్రొత్త సభ్యులు. వీరు ఔస్ మరియు ఖజ్రజ్ రెండు తెగలకు సంబంధించిన వారు. వారి పేర్లు ఈ విధముగా గలవు.

1) అబూ ఉమామ అస్అద్ బిన్ జురార. 2) ఔఫ్ బిన్ హారిస్. 3) రఅఫిఆ బిన్ మాలిక్. 4) ఖుత్బా బిన్ ఆమిర్. 5) ఉఖ్బా బిన్ ఆమిర్. ఉఖ్బా బిన్ ఆమిర్‌ను గూర్చియే ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది. వీరు ఈ సంవత్సరం కూడ హజ్‌కు వచ్చారు.6) ముఆజ్ బిన్ హారిస్, వీరు బనూ నజ్జార్ తెగకు చెందినవారు. 7) జక్వాన్ బిన్ అబ్దే ఖైస్, వీరు బనూ జురైకా తెగకు చెందినవారు. 8) అబూ అబ్దుర్రహ్మాన్ యజీద్ బిన్ సఅలబ. వీరు బనీ బిల్లి తెగకు చెందినవారు. 9) ఉబాద బిన్ సామత్, వీరు బని ఔఫ్ తెగకు చెందినవారు. వారు ఖజ్‌రజ్ కు చెందిన బనూ బిల్లికి చెందినవారు, వీరు బని ఔఫ్ తెగకు చెందినవారు. 10) అబ్బాస్ బిన్ ఉబాద బిన్ నజ్లా. వీరు బని సలాంకు చెందినవారు. 11) అబూ అహిసం బిన్ తైహాన్. వీరు బని అబ్దుల్ అష్అల్ తెగకు చెందినవారు. 12) ఉవైం బిన్ స ఇదా, వీరు ఔస్ తెగలోని బని అమ్రూ బిన్ ఔఫ్‌కు చెందినవారు.

ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజల నుండి దూరము జరిగి ఒక లోయలో వారితో భేటి అయిరి. వారు యస్రబ్ పరిస్థితులు వివరించిరి. ఈ సారి అందరు నిర్ణీత పద్ధతి ప్రకారము హుజూర్(స) హస్తమున బైఅత్ ప్రతిజ్ఞ చేసిరి. మదీనాలో ఇస్లాం స్థాపనకు ఈ బైఅత్ పునాది రాయిగా నిలిచెను. దీని ద్వారానే పునాది వేయబడింది. అప్పటి వరకు ఖడ్గంతో చేయు జిహాద్‌కు అనుమతి లభించలేదు కనుక ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం జిహాద్ విధి గావించబడిన తరువాత మహిళలతో బైఅత్ తీసుకున్న పదాలతోనే బైఅత్ తీసుకొనిరి. అనగా మేము దైవం ఒక్కడేనని విశ్వసించెదము, అన్యారాధన చేయము, దొంగతనం చేయము, వ్యభిచారపు అంచులకు కూడ వెళ్ళము, హత్యలు చేయము, ఎవరిని నిందించము, అన్నిరకాల సత్కార్యాలలో పూర్తి విధేయతను ప్రదర్శిస్తూ మీకు సహకరించెదము. బైఅత్ తరువాత ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. మీరు ఈ ప్రతిజ్ఞను స్థిరత్వము, సహనముతో పాటించినచో మీకు స్వర్గము లభించును. వెనుకంజ వేసినచో మీ విషయము అల్లాహ్‌తఆలా చూచుకొనును. అతడు కోరిన విధముగా మీతో వ్యవహరించును. చరిత్రలో ఈ బైఅత్ అఖ్బ ఊలాగా ప్రసిద్ధి చెందెను. ఎందుకనగా బైఅత్ తీసుకున్న ప్రాంతము పేరు అఖ్బగా పిలువబడు చుండెను. ఇది మక్కా-మినాకు మధ్యన గలదు. అఖ్బ అనగా ఎత్తైన పర్వత దారి.

ఈ క్రొత్త ముస్లిములు మక్కా నుండి తిరిగి వెళ్లుచు మాతో ఒక ఇస్లామీయ బోధకున్ని పంపినచో అతడు మాకు ఇస్లాం బోధించును, మా అన్యారాధకులైన సోదరులకు ఇస్లాం ప్రచారము చేయునని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విన్నవించుకొనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుద్దార్ తెగకు చెందిన ఒక వినమ్రపూర్వక యువకుడు ముస్అబ్ బిన్ ఉమైర్‌ను వారితో పంపిరి. ఆ కాలంలో ఇస్లామీ ముబల్లిఘ్ (ప్రచార కర్త)లను ఖారి లేదా ముఖ్రీ అని పిలుచేవారు. ఎందుకనగా వారి పని ఎక్కువగా పవిత్ర ఖుర్‌ఆన్ వినిపించడం. ఇదే ప్రచారానికి ఉత్తమమైన విధానం. ఈ విధముగా ముస్అబ్ బిన్ ఉమైర్ కూడ వారితో యస్రబ్ వెళ్ళగా అక్కడ వారు ముఖ్రీ నామముతో ప్రసిద్ది చెందినారు. బైఅతె అఖ్బా సానియా 13 నబ్వీ సం॥లో జరిగినది. ఇందులో 70 మంది అన్సార్ బైఅత్ చేసిరి. (సీరత్ ఖాతమున్నబీయీన్ పుట 221-225,227, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ(రజి)).

హజ్రత్ అఖ్బా బిన్ ఆమిర్ బదర్, ఉహద్, ఖందక్ యుద్ధములతో పాటు అన్ని యుద్ధములలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి పాల్గొనిరి. ఉహద్ యుద్ధములో వారు ఆకుపచ్చని రంగు దుస్తుల వలన సైన్యములో ప్రత్యేకంగా కనిపించుచుండిరి. హజ్రత్ అబూబకర్ ఖిలాఫత్ హయాంలో హి॥జ్రి 12వ సం॥లో యమామ యుద్ధములో వారు అమరులైరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 428, ఉక్బా బిన్ ఆమిర్(రజి) ప్రచురణ దారుల్ కుతుబలుం ఇల్మియత్ బెహ్‌రూత్ 1995).


హజ్రత్ అఖ్బా బిన్ ఆమిర్ ఇట్లనిరి. నేను నా కుమారుణ్ణి అతని బాల్యములోనే తీసుకొని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, ఇట్లు వేడుకొంటిని. నా తల్లి దండ్రులు మీ కొరకు త్యాగమగుదురు గాక! నా కుమారుడు అల్లాహ్ తఆలాతో ప్రార్థన చేయుటకు అతనికి ప్రార్థనలు నేర్పించండి. అతణ్ణి కరుణించండి. వారిట్లనిరి. ఓ బాలుడా! ఇట్లు పలుకుము. اللهم انی اسئلك صحة فی ایمان وایمان فی حسن خلق وصلاحا یتبعه نجاة (ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 52, ఉఖ్బా బిన్ ఆమిర్ (రజి) ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 2003).అనగా ఓ అల్లాహ్! విశ్వాసములో వుండగా నేను ఆరోగ్యమును యాచించుచున్నాను. విశ్వాసముతో పాటు సత్ప్రవర్తనలను కోరుచున్నాను. సంస్కరణ తర్వాత విజయమును ఆశించుచున్నాను. అల్లాహ్ తఆలా ఈ అనుచరుల స్థాయి అంతస్థులను పెంచుగాక!

ఇప్పుడు నేను అమెరికాకు చెందిన చాలా ప్రాచీన అహ్మది అయిన ఒక మహిళ గురించి ప్రస్తావింతును. వారి జనాజ నమాజ్ కూడ జుమఅ నమాజ్ తరువాత చదివింతును. వారి పేరు సిస్టర్ ఆలియా షహీద్ గారు. వీరు కీ॥ శే॥ అహ్మద్ షహీద్ గారి సతీమణి. 26 డిసెంబర్ తేదీన వీరు మృతి చెందిరి. అల్లాహ్ తఆలా వీరికి చాలా సుదీర్ఘ ఆయువు ప్రసాదించి సేవ చేయుటకు అనుగ్రహించెను. ఆరోగ్యము కూడ ప్రసాదించెను. వారి వయసు 105 సం॥లు. అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! انا لله وانا الیه راجعون

వారి గురించి అమెరికా అమీర్ గారిట్లు వ్రాసిరి. 1936 సం॥లో బైఅత్ చేయు అనుగ్రహము వారికి లభించెను. 1963 నుండి 1966 వరకు అమెరికా సదర్ లజ్నగా సేవలందించు అనుగ్రహము పొందిరి. 50 సం॥ల కంటే ఎక్కువ కాలము వరకు వారు లజ్న ఇమాఇల్లాహ్ అమెరికాలో జనరల్ కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి, విద్యా కార్యదర్శి, ప్రజా సేవ కార్యదర్శి, స్థానిక సదర్ లజ్నగా సేవలందించు అనుగ్రహము పొందిరి. జమాఅత్, ఖిలాఫత్‌తో ఎల్లప్పుడు గట్టి సంబంధము కలిగి వుండిరి. అన్ని రకాల త్యాగము కొరకు సదా సిద్ధముగా యుండేవారు. ఎంతో ప్రేమానురాగము, ఆప్యాయతగా యుండేవారు. అమెరికా ప్రారంభ అనేక విషయాలు వీరికి జ్ఞాపకం గలవు. వాటిని వీరు అనేక సందర్భాలలో వినిపించేవారు. హజ్రత్ చౌధ్రి జఫరుల్లాహ్ ఖాన్ గారిని భోజనానికి పిలుచు భాగ్యము కూడ వీరికి లభించింది. వీరి భర్త అహ్మద్ షహీద్ గారికి అమెరికా జాతీయ కార్యవర్గములో మరియు పిట్స్‌బర్గ్ సదర్‌గా సేవలందించు భాగ్యము లభించింది. వీరి జ్ఞాపకార్థం వీరికి ఒక కుమారుడు ఉమర్ షహీద్ గలడు, గత 18 సంవత్సరాలుగా పీట్స్‌బర్గ్ సదర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. క్రీ॥శే॥ ఆఫ్రికన్‌కు చెందిన వారైనను అమెరికా వాస్తవ్యులైనారు.

అమెరికా సదర్ లజ్నా సిస్టర్ ఆలియాను గూర్చి ఈ విధముగా తెల్పిరి. వారి నడవడిక, వారి వాకుచాతుర్యం, వారి విధివిధానాలు అన్నియు వారు 76 సం॥లకు పూర్వము చేసిన బైఅత్ ప్రతిజ్ఞనకు అనుగుణముగా తమ జీవితమును గడుపుచున్నారనడానికి ఒక నిదర్శనం. వారి సేవలు కేవలం అమెరికాకు మాత్రమే పరిమితం కాకుండా చుట్టు ప్రక్కల గల దేశాలకు కూడ విస్తరించాయి. గతంలో వివిధ దేశాల సదర్ లజ్నాలు కూడ పాకిస్తాన్ జాతీయ సదర్ లజ్నా ఆధినంలో ఉండే సేవలందించేవారు. ఆ కాలంలో హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని (రజి) గారి భార్యమణి హజ్రత్ మరియం సిద్దీఖా గారు ప్రపంచ మహిళలందరికి సదర్ లజ్నాగా బాధ్యతలు నిర్వహించేవారు. వారు సిస్టర్ ఆలియా గారి సేవలను ఎంతగానో కొనియాడారు.మరల వీరిట్లు వ్రాసిరి. వాస్తవానికి సిస్టర్ ఆలియా గారి పేరు ఏలా లూయిస్. వీరి కాబోయే భర్త విలియం ఫ్రేంక్ బ్రౌనింగ్ గారు ఆఫ్రికన్ మిథోడిస్ట్ చర్చ్‌లో ఉత్సాహవంతులైన సేవకులుగా పనిచేసేవారు. వీరి వివాహానికి అన్ని సిద్ధం చేసుకొనుచుండగా వీరి భర్తకు అహ్మదియ్యత్ గూర్చి తెలిసింది. ఫలితముగా విలియం గారు తమ తల్లిదండ్రులతో అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఆ తరువాత విలియం గారి పేరు అహ్మద్ షహీద్‌గా మార్చడం జరిగింది. ఆలియా వారిని వివాహం చేసుకుంది కాని బైఅత్ మాత్రం చేయలేదు. కొంతకాలానికి అహ్మద్ షహీద్‌గారు పీట్స్‌బర్గ్ జమాఅత్‌కు సదర్‌గా నియమించబడిరి. వీరు కేవలం సదర్‌గానే కాకుండా దేశంలో ప్రచార రీత్యా కూడ తన కంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. ఆ సమయంలో వారికి ఒక కుమారుడు జన్మించాడు, అతనికి ఉమర్ అని నామకరణం చేయడం జరిగింది.

ఆలియా గారు తమ అహ్మదీ అత్తంటివారిలోనే ఉంటూ వారి అత్తమామలకు మరియు భర్తకు తెలియకుండా చాటుగా జమాఅత్ పుస్తకాలను చదవడం ప్రారంభించారు. ఆ సందర్భములోనే వారికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) గారు రచించిన అహ్మదియ్యత్ అనగా స్వచ్ఛమైన ఇస్లాం అనే పుస్తకం వారికి అందినది. దానిని చదివిన తరువాత వీరు చాలా ప్రభావితులైనారు. ఆ తరువాత తమ గృహములో నిర్వహించబడుతున్న శిక్షణ తరగతులలో పాల్గొనడం ప్రారంభించారు. ఒకరోజు అక్కడి ముబల్లిఘ్ గారైన అబ్దుర్రహ్మాన్ బెంగాలి గారి ఉపన్యాసం విన్నారు. వారు తమ ఉపన్యాసంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అభిమతంకు అనుగుణముగా మసీహ్ సిలువ నుండి విముక్తి పొంది కాశ్మీర్‌కు వలస రావడంను గూర్చిన అంశంను ప్రస్తావించిరి. ఆ తరువాత






నుండి నేను చర్చ్‌కు వెళ్ళడం వదిలి మస్జిద్‌కు రావడం ప్రారంభించానని ఆలియా గారు తెల్పినారు. అలా చివరికి వారు 1936లో బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించారు. ఆ తరువాత తన పేరును ఆలియాగా ఎలా మార్చుకున్నారో తెల్పుతూ మరల ఆలియా గారు ఈ విధముగా తెల్పినారు. ఒక పుస్తకంలో నేను ఆలియా అనే పెరును చదివాను, ఆ పేరు నాకు చాలా నచ్చినది అందుకే నేను నా పేరు ఆలియాగా మార్చుకున్నాను.

సిస్టర్ ఆలియా ఎప్పుడు విజ్ఞానంను నేర్చుకోవాలనే ప్రయత్నంలోనే ఉండేవారు. మస్జిద్‌ను పరిశుభ్రంగా ఉండేవారు, వంటలు వండేవారు, నమాజ్‌లు సల్పేవారు, కేవలం విద్యను ఆశించడమే కాకుండా ఎంతో విధేయతతో శ్రమాధానం కూడ చేసేవారు. జమాఅత్ పనులను కూడ చక్కగా చేసేవారు. స్వయముగా మస్జిద్‌ను శుభ్రం చేయడం, స్వయంగా వంటలు వండడం వీరి ప్రత్యేకత. మేము వారిని క్రమం తప్పకుండా నమాజ్ సల్పువారిగానే చూశాము. ఇవి గొప్ప సుగుణాలు. అనారోగ్యులను పరామర్శించుటకు వెళ్ళేవారు. చందాలను క్రమం తప్పకుండా చెల్లించేవారు. పుణ్యకార్యములను గూర్చి లజ్నాలో పదే పదే చర్చించేవారు. సిస్టర్ ఆలియా గారు ఎల్లప్పుడు మహిళలలో ఐక్యత, సోదరీభావంను నెలకొల్పుటకే అధిక ప్రాముఖ్యత నిచ్చేవారు. ఈ విషయాన్నే ప్రస్తావిస్తూ వారు తమ చివరి క్షణాలలో కూడ అనేక మంది సదర్ లజ్నాలకు లేఖలు కూడ వ్రాసారు. ఎల్లప్పుడు వారు ఈ సూక్తిని ఇన్నల్లాహ యుహిబ్బుల్లజీన యుఖాతిలూన ఫి సబీలిహీ సఫ్ఫన్ కఅన్నహుం బునియాన్ మర్‌సూస (స్సఫ్:5) పఠించేవారు. అనగా నిశ్చయముగా అల్లాహ్ తాలా తన మార్గంలో తమ చాతిని ఒక గట్టి గోడవలే పటిష్టముగా నిలబడి యుద్ధం చేయువారిని ఇష్టపడుతాడు.

సదర్ లజ్నా మరల ఇట్లు వ్రాసిరి. సిస్టర్ ఆలియా గారే అందరి కన్న ముందు అమెరికాలో మస్జిద్ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. అదే విధముగా ముస్లిం స్టూడెంట్ స్కాలర్‌షిప్‌ను కూడ ప్రారంభించారు. వారి అధ్యక్షతలోనే మొట్ట మొదటిసారిగా లజ్నా వార్షిక సమావేశాలు నిర్వహించబడ్డాయి. జాతీయం ప్రచార దినమును కూడ వారే ప్రారంభించారు. ఈ రోజు మహిళ సభ్యురాలు వందల ఖుర్‌ఆన్ మజీద్‌లను, వేల సంఖ్యలో ప్రచార ప్రతులు, లీఫ్‌లెట్స్, పరిచయ ప్రతులను దేశములోని వివిధ ప్రాంతాలలోని గ్రంథాలయాలకు పంపించడం జరుగుతుంది. వారు లజ్నా ఇమాఅల్లాహ్ వైపు నుండి ఒక సంచికను కూడ ప్రచురించడం మొదలుపెట్టారు. ఆసంచికకు ప్రపంచ సదర్ లజ్నా గారైన చోటి ఆపా హజ్రత్ మరియం సిద్దీఖా గారు ఆయిషా అని నామకరణం చేశారు. వారు చోటి ఆపాతో ఆ సంచికకు నామకరణం చేయించారు. వారు (ఆలియా) మన బాధ్యతలు, విశ్వాసపు సూత్రాలు అనే పేర్లతో లజ్నా కొరకు ఒక కార్యాచరణను రూపొందించారు. వారి ప్రోత్సహం వలన అమెరికాకు చెందిన లజ్నా ఇమాఅల్లాహ్ డెన్మార్క్‌లో నిర్మించబడుచున్న మస్జిద్‌కు చాలా పెద్ద ఎత్తున ఆర్థిక సహాయమును అందించారు. అదే విధముగా బాల్టామోర్, పీట్స్‌బర్గ్ మొ॥ ప్రాంతాలలో మిషన్ హౌజ్‌లను నిర్మించుటకు కావాలసిన ఫండ్‌ను ఏర్పాటు చేశారు. మరల వీరిట్లు వ్రాసిరి. సిస్టర్ ఆలియాగారిట్లు తెల్పెవారు. ఆ కాలంలో సుమారుగా 98% మంది మహిళలు నూతనంగా బైఅత్ చేసి అహ్మదియ్యత్‌లో చేరారు, కావున వారికి ముందుగా కేవలం నమాజ్ సల్పు విధానం నేర్పుతూ రమజాన్ మాసపు ఉపవాసాలను పాటించునట్లు ప్రోత్సహించాలనే ఒక్క కార్యక్రమమునే చేపట్టేవారము. ఆ తరువాత ముందుగా వారిని ముసుగు ధరించమని ఒత్తిడి చేసేబదులు, వారికి సాంప్రదాయ దుస్తువులు ధరించు అలవాటును అలవర్చి, ఆ తరువాత వారికి ముసుగు ధరించుటకు ప్రోత్సహించేవారము. అంతేగాని నేటి లజ్నా వలే ముసుగును వదిలివేసేవారు కాదు. ముందుగా వారికి సాంప్రదాయక దుస్తువులు ధరింపజేసి ఆ తరువాత వారికి ముసుగు ధరించమని నేర్పించేవారు. ఆ విధముగా వారికి శిక్షణనిచ్చేవారు.

ఆ తరువాత సిస్టర్ ఆలియా గారు లజ్నా సభ్యురాల్లందరికి పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదవడం నేర్పించారు. ప్రతిరోజు పవిత్ర ఖుర్‌ఆన్‌ను నేర్పించుటకు ఒక సమయాన్ని కేటాయించేవారు. ఖుర్‌ఆన్ పఠణం వచ్చిన వారికి అనువాదం మరియు తఫ్సీర్ (వివరణలు) నేర్పించుటకు ప్రయత్నించేవారు. ఆలియా గారి సహకారం వలన బాలికల ఒక పాఠ్యాంశంను కూడ ఏర్పాటు చేయడమైనది. ఫలితముగా బాలికలలో ధార్మిక విద్య పట్ల ఆసక్తి పెరిగింది. వీరు సభ్యురాల్లలో త్యాగస్ఫూర్తిని నింపుటకు అన్ని రకాలుగా తమ బాధ్యతలను నిర్వర్తించారు. అంతేగాకా వారు చందాల పూర్తి లెక్కలను ఎంతో నేర్పుతో నిర్వహించేవారు.

ఒకసారి వారిని జమాఅత్‌లో చేరిన తరువాత ఎదుర్కోవలసి వచ్చే అంశాలేవని వారిని అడుగగా, వారిట్లు సమాధానమిచ్చిరి. జమాఅత్‌లో చేరిన తరువాత చాలా పరీక్షల గడియలను ఎదుర్కోవలసి వచ్చింది. అలాంటి సమయంలో మేము బలహీనతను ప్రదర్శించుటకు బదులు ధైర్యాన్ని ప్రదర్శిస్తూ, దేవుని ప్రీతిని ఆశిస్తూ , అతని ప్రీతికి అనుగుణముగా ఉండుటకు ప్రయత్నించే వారము. ఈ గుణపాఠాన్నే నేను గత 50 సంవత్సారాలుగా లజ్నా సభ్యురాల్లకు నేర్పుతున్నాను. వారి అస్థిత్వం ధైర్యసహసాలకు నిలువెత్తు నిదర్శం, వారి నుండే మేము సన్మార్గపు దారులను పొందేవారము. మరల వారిట్లు వ్రాసిరి. ఇస్లాం ధర్మం ప్రపంచ అన్ని ధర్మాలపై ఆధిక్యతను సాధించుననే పూర్తి నమ్మకం వారికి ఉండేది. అందుకే వారు " ప్రపంచంలో ఇస్లాం ఆధిక్యతను సంతరించుకున్న తరువాత జమాఅత్ అహ్మదియ్య నినాదం ప్రేమించు అందరిని-ద్వేషించకు ఎవ్వరిని యే ప్రపంచంలో రాజ్యమేలునని తెలుపేవారు. అదే విధముగా వారికి ఖిలాఫత్ వ్యవస్థపై కూడ చాలా గట్టి నమ్మకం ఉండేది. ఇస్లాం విజయానికి ఖిలాఫత్ వ్యవస్థయే తాళం చెవి అని వారు నొక్కి చెప్పేవారు. ఖిలాఫత్ వ్యవస్థ వలనే ఇన్షా అల్లాహ్ ఇస్లాం విజం సాధిస్తుందని పదే పదే తెల్పేవారు. ఈ విషయాన్ని వందల మంది సభ్యురాల్ల వరకు ఫోన్ ద్వారా లేఖల ద్వారా అందించేవారు.

మార్చి 23, 2008నాటి మసీహ్ మౌవూద్ దినోత్సహం రోజున వారిచ్చినటువంటి సందేశము ఈ విధముగా గలదు. జనవరి 1, 2008న ప్రపంచంలో ఉన్నటువంటి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించేవారందరు వారి వారి మస్జిద్‌లలో మరియు మిషన్ హౌజ్‌లలో ఏకమై కృతజ్ఞత పూర్వకముగా తహజ్జుద్ నమాజ్ సల్పినారు. మన ప్రియతమ మసీహ్ మౌవూద్ గారి ప్రియమైన ఖిలాఫత్ ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భమున మనం ఇలా చేయకుండా ఎలా ఉండగలము. మరల ఇట్లు వ్రాసిరి. ఓ మా అల్లాహ్! అహ్మదియ్యత్ మార్గంలో ఎదురయ్యే అన్ని రకాల ఆటంకాలను నీవే దూరం చేయుము. నీవు వాగ్దానం చేసినట్లుగా మాకు ఆ విజయాన్ని ప్రసాధించుము. మా మసీహ్ మౌవూద్ (అ) ఈ జమాఅత్‌ను స్థాపించి మా అందరిని ఏకం చేసి ఒకే వ్యక్తిత్వంగా తీర్చిదిద్దారు. అందుకోసమే అహ్మదీయులమైన మనం

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: దర్గా , జమాఅత్ అహ్మదియ్య విశాఖపట్నం. (ఆంధ్ర ప్రదేశ్)

| ఇమామ్ వాఖ్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సా ధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: మహ్మూద్ అహ్మద్ బాబు, అమీర్ జిల్లా మహబూబ్ నగర్ (తెలంగాణ)

ఒకరి బాధలను మరొకరు అర్థం చేసుకోగలుతాము. కష్టాలలో ఒకరు మరొకరికి సహకరించు కుంటాము. ఒకరికొరకు మరొకరు దుఆలు చేస్తుంటారు. ఒకరి సంతోషంలో మరొకరు పాలు పంచుకుంటారు. ఒకరి సమస్యలో మరొకరు బాధను పంచుకుంటారు. అల్లాహ్ తాలా అనుగ్రహం మరియు కృపానుసారం మనమందరం ఒక్కటే. మరల వారు నూతన అహ్మదీ సభ్యురాల్లకు పంపిన తమ సందేశంలో ఈ విధముగా వ్రాసారు. అల్లాహ్ తాలా నాపై అనుగ్రహం కురిపించడం వలన నేను అహ్మదియ్య అభివృద్ధిని నా కన్నులారా చూసు భాగ్యంను పొందినాను. నేను చాలా అదృష్టవంతురాలిని. అల్లాహ్ తాలా మన జమాఅత్‌ను ఇస్లాంను వ్యాపింజేయుటకు మరియు ఇస్లాంకు సేవ చేయుటకు ఎన్నుకున్నాడు. నిజముగా ఇది మనపై అల్లాహ్ కృపయే. మనం ప్రతి శుక్రవారం వర్తమాన ఖలీఫా సందేశాన్ని వింటున్నాము. వారి ఆదేశానుసారంగా నడుచుకుంటూ ఇహపరలోకాలను సఫలీకృతం చేసుకుంటున్నాము. చివరలో వారు ఇలా వ్రాసిరి. నేను దుఆ చేస్తున్నాను. ఓ మా పరిరక్షకుడా! ఇస్లాం విజయంలో ఎదురయ్యే ఆటంకాలన్నింటని దూరం చేయిము. నీ ధర్మము సరైన విధముగా అర్థమగునట్లుగా మా వ్యక్తిత్వంను ప్రదర్శించు భాగ్యమును మాకు అందించుము. మాకు అనేక మంది ధార్మిక సహాయకులను అందించుము. ఈ విధముగా అమెరికాలో అప్పుడు నెలకొన్న పరిస్థితులలో అక్కడి అమెరికా, ఆఫ్రికా నూతన అహ్మదీ సభ్యురాల్లను ఏకం చేయుటలో వారు ఒక ప్రత్యేక పాత్రను పోషించారు.

వారి కుమారుడు మరియు పీట్స్‌బర్గ్‌కు చెందిన సదర్ గారైన ఉమర్ షహీద్ గారిట్లు వ్రాసిరి. నా తల్లిదండ్రులు అహ్మదియ్యత్ మరియు ఖిలాఫత్ ద్వారా ఇస్లాం శత్రువులను ఎదుర్కొనెవారు. మా తల్లిగారు క్రమం తప్పకుండా మీకు లేఖలు వ్రాసేవారు. వారు నాకు లేఖలు వ్రాసేవారు. వర్తమాన ఖలీఫా గారికి లేఖలు వ్రాయాలని నాకు కూడ పదే పదే సూచించేవారు. మరల వారిట్లు వ్రాసారు. నేను నా పిల్లలు నా తల్లి అడుగుజాడలో నడుచునట్లు మా కొరకు దుఅ చేయగలరు. జమాఅత్ సభ్యులు మా తల్లి గారి విషయంలో తమ అభిప్రాయాలను వ్యక్తపర్చినప్పుడు జమాఅత్ సభ్యులలో మా తల్లి గారి పట్ల వారికి ఉన్నటువంటి అభిమానం, ఆప్యాతలను చూసి ఈ స్థాయిలో వారి సేవలున్నాయని నేను ఎన్నడు గ్రహించలేక పోయాను.

అక్కడి మరొక ప్రాంతీయ అహ్మదీ సభ్యురాలు అమెరికన్ సిస్టర్ ఆలియ అజీజ్ లార్డ్ గారిట్లు వ్రాసిరి. ఇస్లాం మరియు అహ్మదియ్యత్‌ను స్వీకరించిన తరువాత వారు అనగా ఆలియ షహీద్ గారు ఒక అహ్మదీయురాలిగా ఆదర్శవంతమైన జీవితంను జీవించారు. వారు సెక్రటరి తాలిమ్‌గా ఉన్నప్పుడు వారు నిర్వహించే పరీక్షలలో ఫేల్ కాకూడదని అందరం కలసి కట్టుగా పరీక్షలకు సిద్దమయ్యేవారము. వయస్సులో నాకన్న వారు చాలా పెద్దవారైనను నాతో ఒక స్నేహితురాలిగానే నడుచుకున్నారు. వారిని ఏదేని విషయంలో ఏదేని ధార్మిక ప్రశ్నడిగినచో వారు ఇతరుల అభిప్రాయాలను గాని, తమ అభిప్రాయాలను చెప్పకుండా కేవలం ఇస్లాం బోధనల ఆధారముగా సమాధాన మిచ్చేవారు. అల్లాహ్ తాలాతో వారికి ఒక ప్రత్యేకమైన అనుబంధము ఉండేది, అందుకే ఇతరులు వారివైపు త్వరగా ఆకర్శితులయ్యేవారు.

హామిద్ మునీర్ గారి భార్య అయినటువంటి సిస్టర్ జమీలా హామిద్ గారిట్లు వ్రాసిరి. వీరు అమెరికా వాస్తవ్యులు. నన్ను వారు చాలా ఇష్టపడేవారు. నీవు నాకు చాలా నచ్చావని నాతో అనేక సార్లు చెప్పుకొచ్చారు. మాతల్లి గారి మరణ సమయంలో వారు నాకొక అభిమాన పూర్వక లేఖను వ్రాసారు.


ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ


ఫలితముగా మరణ తత్వంను అర్థం చేసుకొనుటకు నాకు సౌలభ్యం లభించింది. దైవదూత స్వభావం గలవారు. ఏ అవసరము వచ్చినను, ఏ సలహా కొరకు సంప్రదించినను నేను వారిని కేవలం ఒక ఫోన్ కాల్ దూరంలోనే పొందాను. జమాఅత్‌కు సేవ చేయడం, ఖలీఫా పట్ల అభిమానంను ప్రదర్శిండమే జీవిత లక్ష్యముగా ఉండాలని, నేటి కాలంలో ఇదే మనకు దేవుని త్రాడు అని పదే పదే నచ్చజెప్పేవారు. వారికి దేవుని పట్ల ఉన్నటువంటి నమ్మకంను, ప్రగాఢమైన విశ్వాసాన్ని నేను ఎల్లప్పుడు ఈర్శ్యతోనే చూసేదానిని. మీకు మరణం అంటే భయమేస్తుందా? అని ఒకసారి నేను వారిని అడుగగా, మన ప్రియనేస్తం వద్దకే వెళ్ళు నప్పుడు మనకెందుకు భయమేస్తుందని సమాధానమిచ్చారు. వారికి ఇస్లాం మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సందేశం పట్ల చాలా అవగాహన గలదు.తమ జీవిత మంతయు ఆ సందేశమును ఇతరులకు అందించుటలో గడిపారు.

మరొక అమెరికన్ అహ్మది వాస్తవ్యులు డాక్టర్ రషీద్ గారిట్లు వ్రాసిరి. వారు ఇస్లాం బోధనలను చాలా కఠినముగా ఆచరించేవారు. కాని ఇతరులకు మాత్రం ఎంతో ప్రేమగా నచ్చజెప్పేవారు. వారి ప్రతి అడుగులో దైవం పట్ల ప్రేమాభిమానాలు కనిపించేవి. నాకు అనేకసార్లు వారి ఇంట్లో బస చేయు అవకాశం లభించింది. మేము కలసి నమాజ్ సలుపేవారము, కలసి ఖుర్ఆన్ పఠణం చేసేవారము. ఆ తరువాత వారు ఖలీఫాల నుండి వచ్చిన లేఖలను ఎంతో అభిమానంతో నాకు చూపించేవారు. వారి ఉపన్యాసములు, వారు వ్రాసిన పద్యాల ద్వారా వారికి ఖిలాఫత్ పట్ల ఉన్న అభిమానాన్ని సులువుగా అర్థం చేసుకోవచ్చును. పద్యాలు కూడ వ్రాసేవారు, పైగా వారు చాలా ఓర్పుతో వ్యవహరించేవారు. ప్రతి నెల వారికి ఫోన్ చేసి వారి ఆరోగ్యమును గూర్చి అడిగితెలుసుకోగా వారు ఏనాడు తన ఆరోగ్యంను గూర్చి పిర్యాదు చేయకుండా దేవుని ఉపకారములను, కృతజ్ఞత భావంను వ్యక్తపర్చేవారు.

మరొక అమెరికా వాస్తవ్యురాలు అల్ హాజ్ రషీద్ సాహెబ్ గారి భార్య సిస్టర్ అజీజ గారిట్లు వ్రాసిరి. సిస్టర్ ఆలియా షహీద్ గారు ప్రేమించు అందరిని– ద్వేషించకు ఎవ్వరిని అనే నినాదంనకు పూర్తి ప్రతిరూపంగా నిలిచిరి. వారు మరొక పట్టణంలో ఉన్నప్పటికి మా తల్లిగారితో చాలా ఆప్యాయతతో ఉండేవారు. మా తల్లి గారి మరణం తరువాత కూడ వారు ఈ ఆప్యాయతను కొనసాగిస్తూనే వచ్చారు. నేను అలసత్వం ఎప్పుడు వహిస్తానో బహశా ఆలియాసిస్టర్‌కు తెలిసి ఉంటుంది కాబోలు అందుకే వారు సరైన సమయంలో విశ్వాసాన్ని ప్రేరేపించు లేఖను వ్రాసేవారు.

మరొక మహిళ సభ్యురాలు ఖల్లత్ సాహెబా గారిట్లు వ్రాసిరి. నేను మొదటిసారిగా 1949లో అమెరికాకు వచ్చాను. అప్పుడు ఆలియా సాహెబా గారితో పరిచయం ఏర్పడింది. నేను వారిని మొదటిసారిగా కలిసినప్పుడు నాకు 8 సంవత్సరాల వయస్సు. ఎంతో ఆప్యాయతను ప్రదర్శించేవారు, కలసిపోవు తత్వం గలవారు, చాలా మంచి ప్రభావంను చూపించువారు. ఖిలాఫత్ పట్ల చాలా ఆప్యాయత అనురాగాలు గలవారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) గారితో జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలను గూర్చి వారు అప్పుడప్పుడు తెలుపేవారు. లజ్నా ఇమా అల్లాహ్ అమెరికాలో వారి సేవలు మరవరానివి. ఎంతో అద్భుత ఆధ్యాత్మిక తత్వం గలవారు. వంద సంవత్సరాల వయస్సు ఉన్నప్పటికి సమావేశాలలో పాల్గొనేవారు. మా అందరి కొరకు వారు ఒక ఉదాహరణ.

అల్లాహ్ తఆలా వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారిలో నున్న ధార్మిక సేవ స్ఫూర్తి, ఉత్సాహమును వారి సంతానములో కూడ కల్పించుగాక!

| **ఇమామ్ వాఖ్యములు** | **"ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును"** <br> **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344)** |
|---|---|

**దుఆ ఆశించువారు: ముహమ్మద్ నజీర్ అహ్మద్, అమీర్ జిల్లా వరంగల్ (తెలంగాణ)**

(12వ పేజి తరువాత చదువుము)

చిన్న పిల్లలందరికి చాక్లెట్లను ప్రసాదించారు.

ఈ సమావేశ కార్యక్రమం సాయంత్రం 8.45 ని॥ల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ (అ) మసీదు ఫజల్‌లో ప్రవేశించి మగ్రిబ్ మరియు ఇషా నమాజ్‌లు చదివించారు. నమాజ్ తరువాత ప్రియతమ హుజూర్ (అ ) తమ నివాసంలోకి ప్రవేశించారు.

**1 అగస్టు 2017 మంగళవారం రోజున**

నేడు బంగ్లాదేశ్, ఇండోనేషియా, న్యూజిలాండ్, బర్‌కీనాఫాసు, గోయిటా మాలా,మాస్కో, సీరలోన్,మడ్‌గాస్కర్ లాయిబేరియా, కెమ్‌రోన్, హెన్‌బ్‌వ్రాస్, మరియు గ్యానా నుండి వచ్చిన ప్రతినిధులు హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశాన్ని పొందాయి.

**బంగ్లాదేశం నుండి వచ్చిన ప్రతినిధులతో సమావేశం**

సమావేశ కార్యక్రమం 10.30ని॥లకు ప్రారంభమైంది. మొదులు బంగ్లాదేశం నుండి వచ్చిన ప్రతినిధులు హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశాన్ని పొందిరి.బంగ్లాదేశం నుండి వచ్చిన ప్రతినిధుల్లో ఆ దేశ అధ్యక్షులు, మరియు ఆ దేశ యువజన సంఘ అధ్యక్షులు, ఆ దేశ విద్యా కార్యదర్శి వున్నారు.

బంగ్లాదేశం ప్రతినిధులు హుజూర్ (అ) సేవలో జామియా అహ్మదియ్య యొక్క నూతన రూపాన్ని సమర్పించి కొన్ని సూచనలు పొందారు. జామియా అహ్మదియ్య బంగ్లాదేశం నూతన బంగ్లా అహ్మద్‌నగర్ ఉత్తర బెంగాల్ లో నిర్మిస్తున్నారు. అన్ని విధాల అందంగా నిర్మించాలని హుజూర్ (అ) సూచించారు.ఆ తరువాత బంగ్లాదేశ అధ్యక్షులు జమాత్ కార్యకలాపాల గూర్చి హుజూర్ (అ) గారితో సలహాలు, సూచనలు పొందారు. యువకులు చురుకుగా వ్యవహరించుటు చర్యలు చేపట్టాలని, యువకులు అన్ని కార్యక్రమాలలో పాల్గొనుటకు ప్రోత్సహించాలని యువజన అధ్యక్షునికి హుజూర్ (అ) సూచించారు.బంగ్లాదేశ ప్రతినిధుల సమావేశం హుజూర్(అ) గారితో 10.45ని వరకు కొనసాగింది.ఆ తరువాత బంగ్లాదేశ ప్రతినిధలందరు హుజూర్ (అ) పోటో తీయించుకున్నారు.

ఇండోనేషియా ప్రతినిధులతో హుజూర్ (అ) గారి సమావేశము

హుజూర్ (అ) మహ్‌మూద్ హాల్ లో ప్రవేశించి ఇండోనేషియా ప్రతినిధులతో సమావేశమయ్యారు.ఈ సం॥ ఇండోనేషియా నుండి 102 మంది సంఘ సభ్యులు స్త్రీ, పురుషులు జల్సాలో పాల్గొన్నారు.

హుజూర్ (అ) గారు వార్షిక మహాసభల గూర్చి ప్రశ్నించారు.ఇక్కడ వార్షిక మహాసభలలో పాల్గొన్న తర్వాత ఎలా అనిపించింది అన్నారు.దీనికి సమాధానంగా వారు ఇది మేము పాల్గొనే మొదటి సమావేశం.మా విశ్వాసం, ఆధ్యాత్మికత మరింత వృద్ధి చెందాయి.జల్సా కార్యక్రమాలన్ని మా పై మంచి ప్రభావాన్ని చూపాయి.ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఉన్నప్పటికీ అన్ని కార్యక్రమాలు నిశ్శబ్దంగా జరిగాయి. ఈ జల్సా మాకు ఒక మరుపురాని దృశ్యం అని వారన్నారు. హుజూర్ (అ) ఇండోనేషియా నుండి వచ్చిన ప్రతినిధుల నుద్దేశించి ఇలా ఉపదేశించారు.జల్సా జరుగు రోజుల్లో మీరు గుడారాలలోల్ల వున్నారు. ఇది మీ గొప్ప త్యాగమని కొనియాడారు. ఇప్పుడు మీరు బైతుల్ ఫుతూహ్ లో వున్నారు. ఈ మాట విని మాకు పూర్తి సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది,మేము చాలా సంతోషంగా వున్నామని వారు అన్నారు.

ఇండోనేషియాకు చెందిన ఒక ఐ.టి ఇంజనీర్ సౌదీ అరబ్ నుండి వచ్చారు. వారు అక్కడి సంఘ సభ్యుల సలాం చేరవేర్చారు. మీరు కుటుంబ సమేతముగా జల్సాకు రావడం జరిగింది మాషాల్లాహ్ అని హుజూర్ (అ) ప్రశంసించారు.

ప్రతినిధులందరు ఒకరి తరువాత మరొకరు తమ పరిచయానిచ్చారు. తరువాత తమ గూర్చి తమ పిల్లల గూర్చి దువా కొరకు హుజూర్ (అ) గారితో విన్నవించారు.ప్రతినిధులందరికి పెన్నులు, పిల్లలకు చాక్లెట్స్ ప్రసాధించారు. తరువాత వారందరు కుటుంబాలతో పోటోలు దిగినారు.

ఇండోనేషియా ప్రతినిధులతో ఈ సమావేశం 11.25 ని॥ల వరకు కొనసాగింది. ఆ తరువాత హుజూర్ (అ) తమ కార్యాలయానికి వెళ్లారు.

**న్యూజీలాండ్ ప్రతినిధులతో హుజూర్ (అ) గారి సమావేశము**

న్యూజీలాండ్ నుండి అక్కడి మావొరి (Maori) తెగకు చెందిన నూతన అహ్మదీ మెథ్ (Mathew) అబూబకర్ మరియు వారి సతీమని (Donnalyn Howell) హుజూర్ (అ) గారితో సమావేశ భాగ్యాన్ని పొందారు.తమరు మావొరి తెగకు చెందిన మొదటి అహ్మదీ. అక్టోబర్ 2013లో హుజూర్ న్యూజీలాండ్ ప్రయాణంలో వున్నపుడు మావొరి తెగకు చెందిన రాజు (Tuheitia Paki) హుజూర్ (అ) గారిని తన కేంద్రం (Marae) మరాయి కు స్వాగతించారు. హుజూర్ (అ) గారి గౌరవార్థం స్వాగత సమావేశం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ మావొరి సంతానం న్యూజీలాండ్ యొక్క అతి పురాతన సంతతి.వీరు 13వ శతాబ్దంలో వొసియేనియా (Oceania) యొక్క తూర్పు దేశం పోలినేసియా (Polynesia) నుండి తరలివచ్చి న్యూజిలాండ్ లో స్థిరపడ్డారు. అల్లాహ్ దయ వలన ఈ తెగలో కూడ అహ్మదియ్యత్ స్థాపన జరిగింది.జల్సాలో పాల్గొన్న వీరివురు భార్యభర్తలు అహ్మదీయులు. జల్సాతో చాలా ఉత్సాహాన్ని పొందారని, జమాత్ క్రమపద్ధతితో మేము చాలా ప్రభావితం చెందామని వారు చెప్పారు. మీరు మిమ్ముల్ని జమాత్ ప్రచారకులుగా భావించి మీ సంతతి వారికి జమాత్ సందేశాన్ని ఇవ్వమని హుజూర్ (అ) వారికి హితభోధ చేసినారు. వీరివురు భార్యభర్తలు వారికి సంతాన ప్రాప్తి కలుగాలని హుజూర్ (అ) తో దువాకు విన్నవించారు.

నూతన అహ్మదీ మాతిహ్ (Mathew) అబూబకర్ గారి సతీమణి తన అభిప్రాయాలను ఇలా వ్యక్తపరిచారు. జల్సాలో పాల్గొని హుజూర్ (అ) గారి ప్రసంగాలు విన్న తురువాత జిహాద్ అనగా త్యాగం, కరుణ, దయ, ప్రేమ అని తెలిసిందన్నారు.జమాతే అహ్మదియ్య ఈ జిహాద్ ను ఎల్లప్పుడూ కొనసాగిస్తుండాలని నేను దువా చేస్తున్నాను. ఈ జల్సా వలన

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన వివిధ జాతుల ప్రతినిధులతో కలువడానికి అవకాశం లభించిందన్నారు. మన ఈ సత్సంబంధాలను ఇంకా అభివృద్ధి చెందాలని మేము కోరుకుంటున్నాము. ఆలమీ బైత్ (ప్రపంచ ప్రతిజ్ఞ) చాలా ప్రభావితం చేయు దృశ్యం.సభ్యులందరు ముక్తకంఠంతో బైత్ ప్రతిజ్ఞ చేయుచుండిరి.హుజూర్ (అ) శుభములు పొందుచుండిరి.ఈ సమావేశం 11.35ని॥ల వరకు కొనసాగింది. వీరివురు భార్యభర్తలు హుజూర్ (అ) తో పోటో దిగు భాగ్యాన్ని పొందారు.

**బర్‌కీనాఫాసు ప్రతినిధులతో హుజూర్ (అ) గారి సమావేశం**

తరువాత బర్‌కీనాఫాసు నుండి వచ్చిన ప్రతినిధులు హుజూర్ (అ) గారితో సమావేశమయ్యారు.బర్‌కీనాఫాసు నుండి ముగ్గురు వ్యక్తుల బృంధం రావడం జరిగింది. ఇందులో ఒక అతిథి () మానవ హక్కుల సంరక్షణ అధ్యక్షులు వుండెను.వారు ఇలా అన్నారు బర్‌కీనాఫాసులో గల ప్రాంతాల, కులాల మధ్య ఎలాంటి సమస్యలు తలెత్తరాదని మేము ప్రయత్నింస్తుంటాము. ఇలాంటి సమస్యలు తలెత్తనట్లైతే మీరు విజయాన్ని పొందుతారు, మరియు మీ దేశం అభివృద్ధి చెందుతుందని హుజూర్ (అ) ఉపదేశించారు.నేను హుజూర్ (అ) గారి ప్రసంగం విన్నాను.ఈ ప్రసంగం ఇప్పుడు చాలా అవసరం. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తముగా అశాంతి, వ్యతిరేకతభావం నెలకొని వుంది. ఒకరిపై మరొకరు దాడికి దిగుతున్నారు.వీటన్నింటికి పరిష్కారం హుజూర్ (అ) గారి ప్రసంగంలో గలదు.

హుజూర్ (అ) ఇలా ఉపదేశించారు, మనం ప్రపంచానికి శాంతి సందేశం ఇవ్వాలి.శాంతి స్థాపన కొరకు ప్రయత్నించాలి.ఉగ్రవాదాన్ని, క్రూరత్వాన్ని వ్యతిరేకించాలి.ముఖ్యంగా మానవత్వాన్ని, మానవత్వ విలువలను స్థాపించాలి.ఈ పిలుపునిచ్చునంత వరకు వజయము మనదేనని ఆశించాలి.

హుజూర్ (అ) అతిథులనుద్దేశించి ఇలా అన్నారు.మీరు జల్సాలో మీరు ఏమి చూశారు?మంచి ఆధ్యాత్మిక వాతావరణం, మొత్తం ప్రపంచం నుండి ఇక్కడికి అతిథులు వచ్చారు. సోదరాభావం వుట్టిపడుతుండెను.పరస్పరం అన్నదమ్ముల వలే ఒకరినొకరు సంతోషంగా కలుస్తుండేవారు.దీనితో నేను చాలా ప్రభావితం చెందానని వారన్నారు.మీరు తిరిగి వెళ్ళిన తరువాత జమాత్ ఎలా పనిచేస్తుంది, మానవత్వ విలువలను ఎలా రక్షిస్తుంది, వాటిని అమలు పరుచుటకు నిరంతరం ఎలా కృషి చేస్తుంది అక్కడి ప్రజలకు చెప్పండని హుజూర్ (అ) వారికి హితబోధ చేశారు.

గౌ॥ జుకూ మూరే సాహిబ్ తన అభిప్రాయాన్ని ఇలా వ్యక్తపరిచారు. మీరు నన్ను జల్సాకు ఆహ్వానించినపుడే నాకు ఆశ్చర్యం కల్గింది.నేను మీ జమాత్ సభ్యున్ని కాదు మరియు ముస్లింను కాదు అయినా నన్ను ముస్లిం ఇస్తిమాలో పాల్గొనుటకు ఆహ్వానించారు.ఈ జల్సాలో పాల్గొన్న తరువాత చూసాను జమాత్ రంగు, రూపు, జాతి ఎలాంటి వ్యత్యాసం లేకుండా తన ప్రేమను అందరికి సమానంగా పంచుతుంది.ప్రతి ఒక్కరితో ప్రేమతో వ్యవహరిస్తుంది. అందరిని సమాన దృష్టితో గౌరవిస్తుంది.నేను చాలాసార్లు ధార్మిక నాయకులు ప్రసంగాలు విన్నాను.వారు తమ ధర్మమే సత్యమని భావిస్తారు,ఇతరుల భావాలతో ఆడుకుంటారు. కాని జమాతే అహ్మదియ్య నాయకుల ప్రసంగాలు నేను చాలా శ్రద్దగా విన్నాను, వారి ప్రసంగాల సారాంశము ప్రపంచములో శాంతిస్థాపన. ప్రపంచవాసులు జమాతే అహ్మదియ్య నాయకుని ప్రసంగాలు శ్రద్దగా విని ఆచరించినట్లైతే ప్రపంచములో శాంతి స్థాపన జరుగును. ఒకవేళ ప్రపంచ ధార్మిక నాయకులందరు జమాతే అహ్మదియ్య నాయకుని వలే సందేశానిస్తే మనం ఉగ్రవాదాన్ని, అన్యాయాన్ని ఎదిరించగలము. బూకీనాఫాసు ప్రతినిధులతో ఈ సమావేశం 11.50ని॥ల వరకు కొనసాగింది. తరువాత వారు హుజూర్ (అ) గారితో పోటో దిగినారు.

**కోయిటామాలా మరియు కొస్టారీకా ప్రతినిధులతో హుజూర్(అ) సమావేశం**

ఆ తరువాత కోయిటామాలా, కొస్టారీకా ఇద్దరు పార్లమెంటు సభ్యులు మరియు వారితో వచ్చిన విలేకర్లు మరియు కార్యదర్శులు హుజూర్(అ) గారితో సమావేశమయ్యారు.

కోయిటామాలా నుండి అక్కడి జాతీయ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి ఇలియాన కల్లాస్ () ఈ సారి జల్సాలో పాల్గొన్నారు.ఈవిడగారికి కోయిటామాలా జమాత్ తో మంచి సంబంధాలున్నాయి.కోయిటామాలాలో హ్యూమినిటి ఫస్ట్ లో భాగంగా ఒక నాసిర్ వైద్యశాల నిర్మించబడుతుంది. వీరి ద్వారా ఆ దేశ ఉపాధ్యక్షులు కూడా వైద్యశాలను దర్శించారు. ఆ సంధర్బంలో మన వైద్యశాల గూర్చి వార్తలు ప్రచురితమయ్యాయి.

శ్రీమతి లిగియా ఇలీమా ఫల్లెస్ (Mrs Eleama Falles) కొస్టారికా పార్లమెంటు సభ్యురాలు కూడ మన జల్సాలో పాల్గొన్నారు.వారి సలహాదారుడు శ్రీ డొగ్లెస్ మోంటెరా (Mr Dougles Montero) కూడా వారి వెంట వచ్చారు. అంతేగాకుండా కోస్టారికా నుండి ఒక ప్రొఫెసర్ సర్గియె మోయా (Sergio Moya) కూడా జల్సాలో పాల్గొన్నారు. తమరు ఎన్నో గ్రంధాలు రచించారు, ప్రస్తుతం లాతీని అమెరికాలో ఇస్లాం శీర్షికన ఒక గ్రంథము రచిస్తున్నారు.అంతేగాకుండా కోయిటామాలా ప్రముఖ పత్రికా ప్రేన్సా లిబ్రే (Prensa Libre) విలేఖరి ఓస్కార్ ఫెలిపె (Oscar Felipe) కూడ ఈ ప్రతినిధుల బృంధంలో యుండెను.

కోయిటామాలా జాతీయ పార్లమెంటు సభ్యురాలు ఇలియానా కల్లెస్ (Iliena Calles) ఇలా అన్నారు,హుజూర్ (అ) గారు కోయిటామాలాలో హ్యూమినిటి ఫస్ట ఆధ్వర్యంలో ఒక వైద్యశాల నిర్మిస్తున్నారు. ఇందుకు నేను వారికి ధన్యవాదములు తెలుపుచున్నాను. ఈ జల్సాలో పాల్గొని ఇస్లాం అనుభవపూర్వకమైన దృశ్యాలు చూసిన తరువాత ఇస్లాం గూర్చి మా మనస్సులో గల చెడు అభిప్రాయాలు దూరమయ్యాయి. హుజూర్ (అ) ఇలా సెలవిచ్చారు, ముప్పై వేల మంది, ఎక్కడ ఎలాంటి అల్లరి లేదు. అలువైపుల ప్రేమపూర్వక వాతవరణం.ఇంత గొప్ప కార్యక్రమం ఎలాంటి అల్లర్లు లేకుండా మరెక్కడ జరిగివుండదని నేను అనుకుంటుంన్నాను. ఇస్లాంలో స్త్రీల స్థానం గూర్చి నేను విన్నదానికి ఇక్కడ విరుద్ధ బోధనలు విన్నానని అతిథుడన్నాడు.నేను స్త్రీల విభాగము వైపు వెళ్లి నన్ను నేను సురక్షితముగా భావించాను. ఇస్లాంలో స్త్రీలకు గల స్థానం మరె ధర్మంలో లేదని నాకు నేడు అర్థమైనది. స్త్రీల విభాగానికి వచ్చినపుడు నాకు చాలా సంతోషం కల్గింది.స్త్రీల విభాగంలో మేము సురక్షితముగా వున్నామని భావించాను.దానికి సమాధానముగా హుజూర్ (అ) స్త్రీలు ప్రతి మైదానంలో ముందడుగు వేయాలి, తన కార్యాలన్ని తాను స్వయముగా నిర్వహించుకోవాలని ఉపదేశించారు. ఆవిడా ఇలా చెప్పారు, యు.కే జల్సా లో పాల్గొనుట నాకు మరిచిపోలేని అనుభూతినిచ్చింది.ఇస్లాం, మరియు జమాతే అహ్మదియ్య గూర్చి నా ఆలోచనల్లో గొప్ప మార్పు వచ్చింది. ప్రసారసాధనాలు ఇస్లాం గూర్చి చెడు రూపాన్ని చిత్రీకరించాయి. ఇస్లాం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుందని తప్పుడు ప్రచారం చేశాయి, కాని మనకు ఈ జల్సాలో ఇస్లాం శాంతియుత బోధనల అనుభవపూర్వకమైన దృశ్యాలు చూశాము.జమాతే అహ్మదియ్య నినాదము " ప్రేమ అందరితో ద్వేషము ఎవరితో లేదు" అను మార్గమే నేడు ప్రపంచశాంతి, సోదరాభావం, న్యాయం స్థాపించగలదు. కొన్ని వేలమంది స్వచ్చంద సేవకులు సంతోషంగా సేవలందిస్తున్నారు. వారి ఈ సేవలన్ని " " అనే దానికి నిదర్శనం.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 14 FEB 2019 Issue No. 07

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

**(హుజూర్ అన్వర్ పర్యటణల నివేదిక)**

**హెంగ్రి బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి సమావేశం:**

ఆ తరువాత హుజూర్ అన్వర్ గారు తమ కార్యలయమునకు తిరిగి వచ్చిరి. నిర్ణయిత కార్యక్రమము ప్రకారము హెంగ్రి దేశ బృంధ సభ్యులు అచట హుజూర్‌గారితో సమావేశమైనారు. హెంగ్రి నుండి ఇద్దరు అతిథులతో కూడిన బృంధం జల్సాలో పాల్గొనుటకు వచ్చింది.

వారిలో ఒకరు ప్రొటెస్టెంట్ చర్చ్ యొక్క ఫాదర్ గాబర్ తామస్ (Gabor Tamas ) గారు. రెండవ అతిథి గౌ॥ హెల్గా సోమోజి (Helga somogy). వీరు రెడ్ క్రాస్ సొసైటి డైరెక్టర్ గారి ప్రాతినిధ్యం వహిస్తూ జల్సాలో పాల్గొనిరి.

వారివురి హుజూర్ అన్వర్ గారితో జల్సాను గూర్చి ఎంతో విశ్లేషణాత్మకముగా సంభాషించిరి, అంతేగాకా జల్సా కార్యక్రమాలతో అమితముగా ఆనదించినట్లు కూడ వారు తెలిపారు.

అందుకు హుజూర్ అన్వర్ గారు ఈ ఏర్పాట్లన్ని తాత్కాలికముగా చేసినవి. ఒక మైదానంలో ఒక గ్రామము నివసింప జేయబడినది. జల్సా ముగిసిన కొన్ని రోజుల తరువాత వెళ్ళినట్టైతే అక్కడ కేవలం మైదానమే కనిపించును. మీరు జర్మనీ జల్సాలో పాల్గొన్నట్టైతే అక్కడ ఒక పెద్ద విశాలమైన భవనంలో పూర్తి ఏర్పాట్లు వుంటాయి. ఇక్కడ మాత్రం పూర్తిగా తాత్కాలిక ఏర్పాట్లే చేయబడుతాయి.

ప్రొటెస్టెంట్ చర్చ్ యొక్క ఫాదర్ గాబర్ తామస్ (Gabor Tamas) గారు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తూ ఇలా అన్నారు.నేను క్రైస్తవున్ని మీరు ముస్లింలు , కాని మీతో కలిసినప్పుడు నాకు విశ్వాసశక్తి లభిస్తుంది.అలాగే నా ఆరోగ్యం కూడా చాలా బాగుంటుంది.ఇక్కడి వాతవరణ మార్పు ప్రభావం జమాత్ యొక్క ఏ వ్యక్తి పై కూడ పడలేదు. అంతేగాక ప్రతి వ్యక్తి మొదటి కంటే రెట్టింపు ఆనందంతో మరియు నూతనోత్సాహంతో, చిరునవ్వు ముఖముతో కలుస్తుండేవారు.ఇది నాకు ఒక విచిత్ర అనుభూతి. జల్సా వాతావరణం చాలా ఆధ్యాత్మికత భావము కల్గి యుండెను. జల్సా నిర్వాహకులలో,సేవకులలో ఏ ఆధ్యాత్మిక శక్తి దాగి వున్నదో గాని వారు ఎల్లప్పుడూ కష్టాన్ని సంతోషంగా స్వీకరిస్తూ, ఆనందదాయకంగా వారు తమ విధులను సరియైన విధముగా నిర్వహించుటకు సిద్ధం చేసేది.ప్రపంచంలో జమాతే అహ్మదియ్య దగ్గర తప్ప ఆధ్యాత్మిక శక్తి మరెక్కడ లభించదు. వారు మరిట్లనిరి, హుజూర్ అయ్యదహుల్లాహు తాలా గారిని కలవడానికి ప్రపంచ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో అతిధులు వచ్చినప్పటికి ప్రతమ ఖలీఫా గారు నన్ను గుర్తుపట్టారు. నేను ప్రియతము ఖలీఫా గారి గొప్పతనాన్ని అంచనా వేయలేను. ఖలీఫా గారిని కలిసిన తరువాత ప్రేమ, అప్యాయతలను పొందడమేగాక ఆధ్యాత్మిక శక్తిని పొందుతాము. హుజూర్ (అ) గారితో సమావేశ సంధర్భం నమ్మలేని అనుభవము.హుజూర్ (అ) గారి ప్రసంగాలు వర్తమాన కాల పరిస్థితులకు పరిష్కార మార్గాలు.

గౌరవ హెల్గా సోమోజి (Helga somogy) గారు తమ అభిప్రాయాన్ని వ్యక్తీకరిస్తూ ఇలా అన్నారు. నేను మొదటిసారిగా జమాత్ సభలో పాల్గొన్నాను, పురుషుల విభాగము వైపు వెళ్తూ వేల మంది పురుషుల్లో ఏమవుతుందో అని ఆందోళన చెందాను. కాని కొన్ని క్షణాల్లో నా ఏకాంతం దూరమైంది, నన్ను తోయడం దూరపుమాట ఏ ఒక్కడి చేయి కూడ నాకు తగలలేదు.నన్ను చాలా గౌరవంగా ఆహ్వానించారు.

భోజనం చేసే విభాగంలో ప్రపంచ పలుదేశాల నుండి వచ్చిన వివిధ రంగు,రూపు రేఖలు, పలుజాతులకు చెందిన అతిధులను ఒకే ప్రదేశంలో చూసి చాలా ఆశ్చర్యం కల్గింది. ప్రతి ఒక్కరు పాత పరిచయస్తులవలే కలిసి తిరుగుచున్నారు.వాస్తవానికి వారు వివిధ జాతుల, దేశాల నుండి వచ్చినవారు. ఇలాంటి దృశ్యాన్ని నేను ఎన్నుడూ చూడలేదు, వినలేదు. ఈ వింత అనుభూతిని నేను మాటల్లో చెప్పలేను.

ఏదైనా కార్యక్రమం నిర్వహించుట ఎంత కష్టతరమో రెడ్‌క్రాస్ సేవకురాలిగా నాకు తెలుసు.స్వచ్ఛంద సేవకులు లభించరు.కాని ఇక్కడ వృద్దులు, పిల్లలు, యువకులు ఆనందంగా సేవలందిస్తున్నారు. వారికి ఒక ఆధ్యాత్మిక తృప్తి లభిస్తుంది.ప్రపంచంలో ఇలాంటి దృశ్యం మరెక్కడ కనిపించదు.

హంగరే దేశ ఒక సమూహం హుజూర్ (అ) గారితో 2.20ని॥ల వరకు సమావేశం కొనసాగింది. ఆ తర్వాత వారందరు కలిసి హుజూర్ (అ) గారితో సమూహ చిత్రాన్ని తీసుకున్నారు.

**<u>దక్షిణ కొరియా సమూహంతో హుజూర్ (అ) గారి సమావేశం</u>**

ఆ తరువాత దక్షణ కొరియా నుండి వచ్చిన అతిధి యోంజిన్‌షిన్(Yeongjin shin) హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశ భాగ్యాన్ని పొందారు. ఇతడు వృత్తిరీత్య ఉపాధ్యాయుడు.ఇస్లాం గూర్చి అధ్యయనం చేస్తున్నారు. జల్సా కార్యక్రమాలు మరియు హుజూర్ (అ) గారి ఉపన్యాసాల ద్వారా నేను చాలా నేర్చుకున్నారు. ఇస్లాం గూర్చి నాకు తెలిసింది. నా జ్ఞానం అభివృద్ధి చెందింది. ఇస్లాం ఒక శాంతియుత ధర్మమని తెలిసింది. ఇస్లాంనకు ఉగ్రవాదంతో ఏ సంబంధము లేదు. జల్సా ఏర్పాట్లన్ని చాలా బాగున్నాయి. వర్షం పడినప్పటికీ సేవలందించేవారు చాలా చక్కగా పనులన్ని నిర్వహించారు. ఈ సమావేశం 2.25 ని॥ల వరకు కొనసాగింది. తరువాత హుజూర్ (అ) తో పోటో తీసుకునే భాగ్యాన్ని పొందారు.

**<u>వ్యక్తిగత కుటుంబ సమావేశాలు</u>**

ఈ రోజు నిర్ణయించబడిన కార్యక్రమం ప్రకారముగా సా. 5.15 ని॥లకు వివిధ దేశాల నుండి వచ్చిన జమాత్ సభ్యులతో మరియు కుటుంబాలతో హుజూర్ (అ) గారి సమావేశాలు మొదలైనాయి. నేడు 37 కుటుంబాల 185ప మంది సభ్యులు కాకుండ 31 మంది సభ్యులు వ్యక్తిగత సమావేశాలకు హుజూర్ (అ) గారితో అవకాశం లభించింది. ఇలా మొత్తం 216 మంది సభ్యులు సమావేశ అవకాశాన్ని పొందారు.

హుజూర్ (అ) గారితో సమావేశ అవకాశాన్ని పొందిన కుటుంబాలు ఈ 24 దేశాల నుండి రావడం జరిగింది. పాకిస్తాన్, అమెరికా, బర్‌కీనాఫాసు, నైజీరియా, ఆస్ట్రేలియా, గేంబియా, కెనడా, హెండ్‌వారస్, హేటీ, సౌదీ అరబ్, స్విజర్‌లాండ్ బెల్‌జియం, ఇండోనేషియా, గానా, బెహరేన్, నార్వే, దుబయ్, ఫిజ్జీ, యుగండా, అబూజేహబే, యుకే, ఇండియా, షార్జా, కలిసిన ప్రతి వ్యక్తి తమ ప్రియతమ నాయకునితో పోటో తీసుకొను భాగ్యాన్ని పొందారు. విధ్యార్థి, విధ్యార్థులకు హుజూర్ (అ) పెన్నులు బహుకరించారు. (10వ పేజీలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz